నవతెలంగాణ 1
సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట
గురువారం 02 ఫిబ్రవరి 2023

కొండపోచమ్మ సాగర్ నీటిని విడుదల చేసిన మంత్రి



నవతెలంగాణ-చేగుంట

గోదావరి నీళ్ల తెచ్చి చేగుంట రైతన్నల కాళ్ల కడిగిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని వైద్య ఆరోగ్య, ఆర్థిక మంత్రి తన్నీరు హరీశ్ రావు పేర్కొన్నారు. మండలంలోని బోనాల శివారులో కొండపోచమ్మ సాగర్ కాల్వ ద్వారా ఆదివారం మంత్రి హరీశ్‌రావు నీటిని విడుదల చేశారు. మంత్రి హరీశ్ రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డిలతో కలిసి గంగమ్మకు పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పాలనలో రైతన్నలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజ్ శిర్ష ,ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జెడ్పీటీసీ శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్, జిల్లా నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్, పీఏసీఎస్ సొసైటీ చైర్మన్‌లు కొండల్ రెడ్డి, మేకల పరమేష్, వైస్ చైర్మన్ పట్నం తనిషా, పీఆర్ డీఈ నర్సింలు, సర్పంచులు మల్లేష్, దోరగొల్ల రాములు, దోశల బాల నర్సు, భాస్కర్, మోహన్ రాథోడ్, ఎంపీటీసీలు హెూలియా, నాయకులు బక్కి వెంకటయ్య, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

కేతకి సన్నిదిలో పలువురు రాజకీయ నాయకులు



నవతెలంగాణ-ఝరాసంగం

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పండగను పురస్కరించుకుని రాజకీయ నాయకుల తాకిడి నెలకొంది. శనివారం రాత్రి సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజ అనంతరం పూలమాల శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు. ఆదివారం జహీరాబాద్ టిపిసిసి నాయకులు వై నరోత్తం స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అధికారులు అమ్మమెంటు అందజేసి తీర్థప్రసాద్ అందించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు జైపాల్, రాజ్ కుమార్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణం

నవతెలంగాణ-అమీన్‌పూర్

మహాశివరాత్రి రెండో రోజైన బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున దేవస్థానం ప్రాంగణలో స్వామి వారి కల్యాణ మహెూత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రహ్లాదతో పాటు పలువురు అర్చకులు స్వామి వారి చరిత్రను భక్తులకు వివరిస్తూ కల్యాణం ఘనంగా నిర్వహించారు. ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం మహా శివ రాత్రి వేడుకలు మూడ్రోజుల పాటు ఆలయ కమిటీ, ప్రజా ప్రతినిధులు, వివిధశాఖల అధికారుల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జరిపించారు. ఈ కళ్యాణం మహెూత్సవ కార్యక్రమంలో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాద మ్మ, అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి దంపతులు, ఆలయ కమిటీ చైర్మన్ ఏనుగు తులసి రెడ్డి దంపతులు, అమీన్పూర్ సుజాత, ఆలయ కమిటీ సభ్యులు, అమీన్పూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, పలువురు ముఖ్య నాయకులు, వివిధ శాఖల అధికా రులు, ఆలయ కమిటీ సభ్యులు, మున్సిపాల్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏనుగు తులసి రెడ్డి పలువురు ము ఖ్య అతి థులను ఘనంగా సన్మానించారు. కళ్యాణం అనం తరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాలను స్వీకరించారు.



ఉపాధికి ఆధార్ లింకు



మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం మరో కుట్రకు పూనుకుంది. కూలీల వేతన చెల్లింపులు ఆధార్-రూటెడ్ చెల్లింపు వ్యవస్థను తప్పని సరి చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బ్యాంకు ఖాతాకు ఆధార్ లింకు చేస్తే తప్ప కూలీలకు వేత నాల చెల్లింపు జరగదు. ఆధార్ కార్డులేనోళ్లు... సాంకేతిక సమస్యలున్నోళ్లకు పని లభించే పరిస్థితి ఉండదంటున్నారు. 30 శాతం పేదలకు ఆధార్ సమస్యలున్నాయి. వీరందర్నీ క్రమంగా ఉపాధి హామీ పనికి దూరం చేయదానికే కేంద్రం ఆధార్ లింకు నిర్ణయం తీసుకుందనే విమర్శ ఉంది. కేంద్రం ఆదేశాల మేరకు అధికారులు ఆధార్ అనుసంధానం చేసే పనిలో పడ్డారు.

- ఆధార్-రూటెడ్ చెల్లింపునకు కేంద్రం ఉత్తర్వులు
- కూలీల ఖాతాలకు ఆధార్ అనుసందానం
- 30 శాతంపైగా ఆధార్‌కు సాంకేతిక సమస్యలు
- 100 రోజుల పని డిమాండ్‌ను తగ్గించేలా కేంద్రం కుట్ర
- ఈజీఎస్‌ను నిర్వీర్యం చేయడానికే: నర్సింహులు, వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

గ్రామీణ పేదలకు 100 రోజుల గ్యారంటీ పని కల్పించే పథకాన్ని పోరాడి సాధించుకోబడింది. ఎన్ఆర్ఈజీఎ వచ్చాక పేదలకు పని లభిస్తుందనే భరోసా ఏర్పడింది. ఏడాదిలో కనీసం వంద రోజులైనా పని కల్పించబడుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంలో అమలయ్యే ఈ పథకానికి పాలకులు అనేక మార్పులు తీసుకొస్తున్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎన్ఆర్‌జీఎస్ఎకు బడ్జెట్‌లో కేటాయి ంపులు తగ్గించడమే కాకుండా కూలీలకు పని లేకుండా చేసేందుకు అనేక సవరణలు చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం నిధుల్ని మళ్లిస్తూ మిషన్లకు పని చూపుతూ కూలీల పొట్ట కొడుతోంది. రెండు ప్రభుత్వాలు అనుసరించే విధానాల వల్ల ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం కావడమే కాకుండా అందులో లబ్దిపొందే కూలీలనూ కుదించే కేట్రలు జరుగు తున్నాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించే విషయంలో ఆధార్ లింక్‌ను అనివార్యం చేస్తూ రాష్ట్రాలకు ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభు త్వం కూడా దాన్ని అమలు చేస్తుంది. ఇప్ప టికే జిల్లాల్లో అధికారులు ఉపాధి కూలీల బ్యాంకు ఖాతాలకు ఆధార్‌ను అనుసంధానం చేస్తున్నారు. ఆధార్‌కు సాంకేతిక సమస్య లున్నా, ఆధార్‌లేక పోయినా అట్టి కూలీల జాబ్‌కార్డుల్ని పక్కన పడేస్తున్నారు.

పని గ్యారంటీ లేకుండా చేయడమే

ఉపాధి హామీ పథకం కింద లబ్దిపొందుతున్న కూలీలకు పని గ్యారంటీ లేకుండా చేసేందుకే కేంద్రం ఆధార్ లింక్ తప్పనిసరి చేసింది. సంగారెడ్డి జిల్లాలో 647 గ్రామాల పరిధిలో 272000 జాబ్‌కార్డులున్నాయి. వీటిల్లో 5.28 లక్షల మంది కూలీలు నమోదై ఉన్నాయి. సిద్దిపేట జిల్లాలో 499 గ్రామాల్లో 213856 జాబ్‌కార్డులున్నాయి. వీటిలో 4.51 లక్షల మంది కూలీలు నమోదై ఉన్నారు. మెదక్ జిల్లాలో 569 గ్రామాల పరిధిలో 216082 కుటుంబాలకు జాబ్‌కార్డులున్నాయి. వీటిల్లో 4.65 లక్షల మంది కూలీలు నమోదై ఉన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 701938 కుటుంబాలకు ఉపాధి హామీ చట్టం కింద జాబ్‌కార్డులు జారీ చేయబడి ఉన్నాయి. వీటిల్లో 14.44 లక్షల మంది పేదలు నమోదై ఉన్నారు. వీరంతా వ్యవసాయ సీజన్లో కాకుండా ఇతర సమయంలో ఉపాది హామీ పనులు చేసుకుని కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలే 95 శాతం మంది కూలీలు ఉపాధి పని చేస్తున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. ఒక్కో కూలికి ఏటా కనీసం 100 రోజుల పని గ్యారంటీగా కల్పించాలని చట్టంలో ఉంది. ఆ ధిమాతో గ్రామీణ పేదలు వలసలు పోకుండా ఉన్న ఊరిలోనే ఉపాధి చట్టం కింద దొరికిన పనిచేసుకు ంటున్నారు. కేంద్రం తీసుకొచ్చిన ఆధార్-రూటెడ్ చెల్లింపు వ్యవస్థ వల్ల కూలీలకు నష్టం చేకూరే ప్రమాదముందని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, ఆర్థిక, సామాజిక నిపుణులు పేర్కొంటున్నారు. 1 ఫిబ్రవరి 2023 నుంచి వ ఇదిగా కూలీలకు ఆధార్ లింకు అయితేనే వేతనాలు చెల్లించాలని కేంద్రం ఆదేశించింది. ఇందు కోసం ఇప్పటికే గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు జాబ్‌కార్డులున్న కూలీల బ్యాంకు ఖాతాలకు ఆధార్‌ను లింకు చేయాలని బ్యాంకర్లను కోరారు. మెదక్ జిల్లాలో 20 వేల జాబ్‌కార్డులకు ఆధార్‌లో సాంకేతిక సమస్యలున్నట్లు గుర్తించారు. వాటిని అనుసంధానం చేయడానికి వీలుకావట్లేని అధికారులు చెబుతున్నారు. మరో పది వేల కార్డుల ఇన్‌యాక్టీవ్‌గా చూపుతున్నారు. ఇలా 30 వేల కార్డుల వరకు కొత్త నిబంధనల వల్ల పని పొందకుండా పోనున్నారు. అలాగే సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లోనూ 25 నుంచి 30 శాతం వరకు ఆధార్ సమస్యలున్నాయి. వీరందరికీ ఉపాధి పని కల్పించడం వీలుకాదంటున్నారు.

ఈజీఎస్‌ను నిర్వీర్యం చేసే కుట్ర



కేంద్రం ఈజీఎస్‌ను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుంది. ఇటీవల బడ్జెట్‌లో ఎన్ఆర్ఈజీఎకు రూ.29 వేల కోట్ల మేరకు కోత విధించింది. తాజాగా ఆధార్ లింక్ పేరిట కూలీలకు పని లేకుండా చేస్తుంది. బీజేపీ అధికారంలోకి వచ్చాక ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుతున్నారు. గ్రామీణ పేదలకు పని లభించడం ఇష్టపడని వైఖరితోనే కేంద్రం నిధుల్లో కోతపెట్టడం, సాంకేతిక సమస్యల్ని సృష్టించడం చేస్తుంది. ఆధార్‌తో లింకు లేకుండా జాబ్‌కార్డు కల్గి ఉండి పని కావాలని కోరిన ప్రతి కూలీకి పని కల్పిం చాలి. పార్లమెంట్‌లో చేసిన చట్టాన్ని మోడీ ఉల్లంఘిస్తు న్నారు. పేదలకు పనిలేకుండా చేసే కుట్రల్ని మానుకోవాలి.

శశిధర్, వ్యకాస జిల్లా కార్యదర్శి, సిద్దిపేట



ఆప్‌తోనే అవినీతి రహిత పాలన

నవతెలంగాణ-సంగారెడ్డి

అవినీతి రహిత సుపరిపాలన ప్రజలకు అందిస్తున్న ఏకైక పార్టీ.. ఆమ్ ఆద్మీ(ఆప్) అని ఆ పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ దిడ్డి సుధాకర్, బుర్ర రాము గౌడ్ అన్నారు. ఆదివారం ఆమ్ ఆద్మీ పార్టీ మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గ విస్తృతస్థాయి వాలంటరీల సమావేశం సంగారెడ్డి పట్టణంలో పార్లమెంటరీ కన్వీనర్ జనార్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఎన్నో పార్టీలు అధికారంలోకి వచ్చాయి కానీ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో విఫలమయ్యాయన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావం ఒక చారిత్రాత్మక ఘట్టమని, ఆమ్ ఆద్మీ పార్టీ బాబాసాహెబ్ అంబేద్కర్ షహీద్ భగత్ సింగ్ ఆశయాలు నెరవేర్చడమే లక్ష్యంగా ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ పనిచేస్తున్నారని అని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఎదుగుదల చూడలేక బిజెపి కేంద్ర ప్రభుత్వం ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుల పైన ఈడి, ఇన్కమ్ టాక్స్, సిబిఐ దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పి అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఎన్ని ఇబ్బందులు పెట్టిన ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ఆమ్ ఆద్మీ పార్టీ ఎదుగుదలను సుపరిపాలనను ఆపలేరన్నారు. తెలంగాణలోనూ ఇతర రాజకీయ పార్టీలకు దీటుగా ఆప్‌ను బలోపేతం చేస్తామన్నారు. సంగారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ రాజశేఖర్ గౌడ్ , సాంగారెడ్డి పట్టణ కన్వీనర్ సరబ్ జీత్ సింగ్ , పటాన్చెరువు కన్వీనర్ రాజారాం రెడ్డి, సీనియర్ నాయకులు రాష్ట్ర పిఆర్‌ఓ సయ్యద్ గఫర్ రాష్ట్ర అధికార ప్రతినిధులు అబ్దుల్ అడ్వకేట్ మెహమూద్ పాల్గొన్నారు

నాడు ఎద్దడి.. నేడు మత్తడి

- నీటి కరువు మండలాల్లోనూ జలకళ
- కాళేశ్వరం నీటితో నిండుకుండల్లా చెరువులు
- వైద్యారోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు
- నార్లపూర్ బొల్లికుంటలోకి నీటి విడుదల
- ప్రారంభించిన కొద్దిసేపటికే తెగిన కాల్వ



నవతెలంగాణ-నిజాంపేట

ఒకనాడు నీటి ఎద్దడితో నిజాంపేట, రామాయంపేట ప్రాంతం తీవ్ర కరువులో ఉండేది.. కానీ నేడు కాళేశ్వరం నీటితో ఈ ప్రాంతమంతా సస్యశ్యామలం కానుంది. వేసవిలోనూ ఇక్కడి చెరువులు నిండకుండలా మారబోతున్నాయి అని వైద్యారోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. నిజాంపేట మండల పరిధిలోని నార్లపూర్‌లో గల బొల్లికుంటలోకి కొండపోచమ్మ సాగర్ నుంచి వచ్చే నీటిని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డితో కలిసి ఆదివారం మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సారథ్యంలో అద్భుతమైన ప్రాజెక్టులూ నిర్మిస్తూ.. ప్రతీ ఎకరాకు నీరందిస్తున్నామన్నారు. కరీంనగర్ జిల్లాలోని మేటిగడ్డ దగ్గర 530 మీటర్ల ఎత్తు నుంచి గోదావరి జలాలను ఎత్తిపోస్తూ.. 310 కిలోమీటర్ల దూరంలో ఉన్న నార్లపూర్ గ్రామానికి నీళ్లు అందజేయడం గొప్ప విషయమన్నారు. కేంద్ర ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరించి నిధుల్లో కోతలు పెడుతున్నా.. సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. సొంత స్థలం ఉన్నవారికి త్వరలోనే మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. అతి త్వరలో గర్భవతులకు కేసీఆర్ న్యూట్రీషియన్ కిట్ అందిస్తామన్నారు. కలెక్టర్ రాజర్షి షా, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బక్కి వెంకటయ్య నిజాంపేట ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, సర్పంచుల ఫరం మండలాధ్యక్షుడు అమర సేనా రెడ్డి, కల్వకుంట పీఏసీఎస్ చైర్మన్ అందే కొండల్ రెడ్డి, ఎంపీటీసీ బాల్రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల మహేష్, తిప్పనగుల్ల సర్పంచి మంగ్లీ పల్లి చంద్ర వర్ధిని యాదగిరి, బచ్చు రాజు పల్లి సర్పంచ్ గాజులపల్లి నరసవ్వ తదితరులు పాల్గొన్నారు

ప్రారంభించిన కాసేపటికే తెగిన కాల్వ..

మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా ప్రారంభించిన కాల్వ గేట్లు.. ప్రారంభించిన కొద్ది సేపటికే తెగిపోయాయి. దీంతో పక్కనే ఉన్న వరిపొలాల్లోకి నీరు పెద్ద చేరడంతో పంట తీవ్రంగా దెబ్బతిన్నది. అయితే 'పనుల్లో నాసిరకం' ఉన్నదని నవతెలంగాణ పత్రిక గతంలోనే ప్రచురించింది. అయినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంతో పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని బాధిత రైతులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



బసవేశ్వర ఎత్తిపోతల పథకం త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్



బసవేశ్వంపెత్తిపోతల పథకాన్ని త్వరగా పూర్తి చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు పట్లోళ్ల సంజీవరెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి స్వగృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో ఆయన మాట్లాడారు. బసవేశ్వర ఎత్తిపోతల పథకం సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించి ఏండ్లు గడుస్తున్నా.. ఇంకా పనులు ప్రారంభించలేదన్నారు. గతంలో నల్ల పోచమ్మ లిఫ్ట్ ఇరిగేషన్ లింగంపల్లిలో ప్రారంభించినా.. ఒక ఎకరాకు కూడా నీళ్ల అందించలేదన్నారు. నల్లవాగు ప్రాజెక్టుకు 5 ఏండ్ల నుంచి ప్రతీ సంవత్సరం బడ్జెట్లో రూ.24 కోట్లు చూపిస్తూ మోసం చేస్తున్నారన్నారు. మునిసిపల్‌లో బాలసంధానం, స్త్రీశక్తి భవనం మన్సూర్‌పూర్ బ్రిడ్జి పనులు శిలాఫలకాలే పరిమితం అయ్యాయని ఎద్దేవా చేశారు. గతంలో సింగూరు రైతులకు కాంపనేషన్ ఇవ్వలేదని.. ఇప్పుడు బసవేశ్వర రైతులకు ఎలా ఇస్తారన్నారు. మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నేరడి గుంటలో బండ్ల ఊరేగింపు

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల పరిధిలోని నేరడి గుంట గ్రామంలో ఆదివారం శ్రీ కేతాకి సంగమేశ్వర ఆలయం వద్ద బండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. మహా శివరాత్రి పురస్కరిం చుకొని 15వ వార్షికోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. సర్పంచ్ చందులత వీర్ మల్లప్ప, ఎంపీటీసీ కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. గ్రామ పెద్దల రాజు పటేల్, గ్రామ మాజీ సర్పంచ్ జగన్ మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శివరాజ్, గ్రామ మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇవ్వండి



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇచ్చి.. అధికారాన్ని అందించాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం బొల్లారంలో ఏర్పాటుచేసిన ప్రజా గోస బిజెపి భరోసా స్ట్రీట్ కార్నర్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో భూకబ్జాలు విపరీతంగా పెరిగాయని.. అభివృద్ధి మాత్రం శూన్యంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం పథకాలే అందరికీ అందిస్తు న్నారన్నారు. బీజేపీ బొల్లారం అధ్యక్షుడు భరత్ చారి,అరుణ్ కుమార్, శారద, రోహిత్ సింగ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



సోలక్‌పల్లిలో బీజేపీ శక్తికేంద్రం సమావేశం

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని సోలక్పల్లిలో ఆదివారం బీజేపీ శక్తి కేంద్రం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్, పటాన్చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ గోదావరి అంజి రెడ్డి ,మండల కోఆర్డినేటర్ అంగడి బాలరాజు, ఓబీసీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు దేవేందర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరు లక్ష్మణరావు, బీజేపీ మండలాధ్యక్షులు బండి శ్రీకాంత్ గౌడ్, మండల దళిత మోర్చా అధ్యక్షులు సాయికుమార్, మండల ప్రధాన కార్యదర్శి కావలి వీరేశ్ చారి, జిల్లా యువ మోర్చా కార్యదర్శి మహేష్, శక్తి కేంద్రం ఇన్చార్జి రణధీర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శివనామ స్మరణతో మారుమోగిన చిట్కుల్

- కన్నుల పండుగ్గా సాగిన శివపార్వతుల కల్యాణోత్సవం
- నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో వైభవోపేతంగా శివోత్సవం
- హాజరైన శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్







నవతెలంగాణ-పటాన్‌చెరు

శివరాత్రిని పురస్కరించుకుని చిట్కుల్ మల్లన్న దేవాలయ ఆవరణం హర హర మహాదేవ.. శంభో శంకర అంటూ ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాగరణ కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. మండలంలోని ఇస్నాపూర్ చౌరస్తా నుంచి మల్లన్న దేవాలయం వరకు శివపార్వతుల ఉత్సవ విగ్రహాలు కేరళ డప్పులు, కళాకారుల వేషధారణలతో అలరిస్తూ పెద్ద ఎత్తున ఊరేగింపు కొనసాగింది. మల్లన్న దేవాలయం కళ్ళు మిరి మిట్లు గొలిపే కాంతులతో పెద్ద ఎత్తున మంచు కొండల్లో శివుని ప్రతిమ సెట్టింగ్ ఏర్పాటు చేసి.. నర్మదా నది నుంచి తెచ్చిన బాన లింగాన్ని ఏర్పాటు చేసి మహన్యాస రుద్రా భిషేకం వంటి 11 అభిషేకాలు కాజీ పీఠాధిపతి శివ నాగేంద్ర సంస్వతి మహాస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. అర్ధరాత్రి లింగోద్భవ ప్రత్యేక కార్యక్రమం ఒళ్ళు ఆధ్యాత్మిక భావనతో పులకరించే విధంగా కొనసాగింది. అలాగే శివపా ర్వతుల కళ్యాణం కన్నుల పండుగగా సాగింది. ఆధ్యాత్మిక భావనను ఉట్టిపడేలా రుద్రపఠనం కూడా నిర్వహించారు. ప్రముఖ వ్యాఖ్యాతగా ఉదయభాను అలరించగా సినీ సింగర్స్ గీతా మాధురి, కల్పన, ఇండియన్ ఐడిల్ రేవంత్‌లు ఆధ్యాత్మిక ఉప్పొంగేలా భక్తి పాటలు ఆలపించారు. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు తెల్లవారుజామున మూడు గంటల వరకు ఏకధాటిగా కొనసాగాయి. భక్తులతో తెల్లవారు జాము వరకూ మల్లన్న దేవాలయ ఆవరణ సందడిగా మారింది. జరుగుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎప్పటికప్పుడు వీక్షించేలా ఆవరణ వద్ద ఎల్ ఈడీ తెరలు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎంఎంఆర్ యువసేన సభ్యులు అన్ని తామై చూసుకున్నారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, కార్పొరేటర్ పుష్పనాగేష్ యాదవ్, అమీన్పూర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్,మఠం బిక్షపతి,సపానదేవ్, శంకర్ యాదవ్, పులి మామిడి రాజు, మనోహర్ రెడ్డి, పృథ్వీ రాజ్, భక్తులు, ప్రజలు, నాయకులు యువసేన సభ్యులు పాల్గొన్నారు.

మల్లన్న క్షేత్రంలో పెద్దపట్నం

- తరలివచ్చిన భక్తజనం
- పెద్దపట్న తొక్కేందుకు దూసుకొచ్చిన భక్తులు
- నియంత్రించడంలో పోలీసులు విఫలం
- కాసేపు తోపులాట.. స్వల్ప లాఠీఛార్జ్





నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్న జాతర బ్రహ్మెత్సవాలలో భాగంగా మహాశివరాత్రి ముఖ్యఘట్టమైన పెద్దపట్నం ఘనంగా ముగిసింది. ముఖ్య ఘట్టమైన పెద్ద పట్నం చూడటానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

లింగోద్భవ కాలంలో ప్రత్యేక పూజలు..

మహాశివ రాత్రి సందర్భంగా లింగోద్భవ సమయంలో శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు ఆలయ గర్భగుడిలో అర్చకులు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం చేశారు. ఆలయ తోటబావి వద్ద 150 మంది ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో 41 వరుసలతో పెద్దపట్నం వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం అర్ధరాత్రి 1-30 ని.ల నుంచి ఆదివారం తెల్లవారుజామున 5-30 గంటల వరకు పెద్దపట్నంను భక్తులు తిలకించి మల్లన్న నామస్మరణ భక్తిశ్రద్ధలతో స్మరించారు. ఆలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం చేసిన అనంతరం ఆలయ అర్చకులు స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పల్లకిలో ఆలయ తోటమాల వద్దకు చేర్చారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పెద్దపట్నం కార్యక్రమాన్ని ప్రారంభి ంచారు. పెద్దపట్నం తిలకించేందుకు వచ్చిన భక్తులను మండపంలోని 4 వైపులా ఉన్న గ్యాలరీలలోకి భక్తులను పోలీసులు పంపించారు. ఆలయ తోటబావి వద్ద సుమారు గం.1.20ని.లకు ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో పెద్దపట్నం కోసం లింగోద్భవకాలంలో అర్ధరాత్రి గ.1.33 ని.లకు ఒగ్గు పూజారులు కొత్త గొంగడిలో బియ్యాన్ని సుంకించి మైలపోలు పోసి పెద్దపట్నంను ప్రారంభించారు. పెద్దపట్నం కోసం దేవస్థానం తరుపున తెచ్చినదానితో పాటు భక్తులు తెచ్చిన క్వింటాళ్ళ కొద్దీ పసుపు, కుంకుమ, బియ్యం పిండి, పచ్చ ముగ్గులను వినియోగించారు. గ్యాలరీలలోని భక్తులు పెద్దపట్నంను కిలకించేందుకు గ్యాలరీలలో ప్రత్యేక ఎల్ఈడీలను ఏర్పాటు చేశారు.

పెద్దపట్నంలో తోపులాట, స్వల్ప లాఠీచార్జ్..

మల్లన్న జాతర బ్రహ్మెత్సవాల్లో ముఖ్యగట్టమైన పెద్దపట్నం తొక్కేందుకు భక్తులు నాలుగు వైపులా ఉన్న గ్యాలరీల నుంచి ఒక్కసారిగా ఎక్కి పట్నం వైపు దూసుకొచ్చారు. వారిని అదుపు చేయడంలో పోలీసు అధికారులు విఫలం అయ్యారు. దీంతో సుమారు రెండు గంటల పాటు తోపులాట జరిగింది. అయినప్పటికీ నియంత్రణ కాకపోవడంతో పోలీసులు స్వల్ప లాఠీచార్జ్ చేశారు. పెద్దపట్నం 41 వరుసలతో పూర్తి చేసిన అనంతరం ఒగ్గు పూజారులు ఊరేగింపుగా భోనాలు తెచ్చి పెద్దపట్నం వద్ద పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు విగ్రహలతో ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అరకులు మహాదేవుని రవి, భాస్కర్ల పడిగన్నగారి ప్రసాద్‌లు ఉత్సవ విగ్రహలను గర్భగుడి నుంచి పెద్దపట్నం వద్దకు చేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటి ఆలయ అర్చకులు ఉత్సవ విగ్రహాలతో పెద్దపట్నం దాటిన అనంతరం గ్యాలరీలలోని భక్తులు, శివసత్తులు గుంపులు గుంపులుగా పెద్దపట్నం దాటారు. పెద్దపట్నం ముగ్గును నుదుట బొట్టు పెట్టుకుంటూ వెళ్ళి స్వామిని దర్శించుకున్నారు. పెద్దపట్నం సందర్భంలో ఆదివారం ఉదయం ఆలయ గర్భగుడిలో స్వామికి అన్న పూజ నిర్వహించారు. ఆలయ గర్భగుడిలోని పుట్టు లింగం ముందు పెరుగన్నంతో స్వామివారి ప్రతిమను తయారు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ ప్రసాదాన్ని భక్తులకు వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ బాలాజీ, సూపరింటెంట్ నీల చంద్రశేఖర్, ఆలయ సిబ్బంది, ధర్మకర్తలు కందుకూరు సిద్దిలింగం, నారెడ్ల సౌజన్య, కొంగరి గిరిధర్, సూటిపల్లి బుచ్చిరెడ్డితో పలువురు పాల్గొన్నారు.




సంగమేశ్వర స్వామిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు

నవతెలంగాణ-ఝరాసంగం



జిల్లాలోని అతి పురాతనమైన శైవ క్షేత్రాల్లో ఒకటైన ఝరాసంగం శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి వారి దేవాలయంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. మహాశివరాత్రి పురస్కరి ంచుకుని శనివారం అర్ధరాత్రి జాగరణ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ముందుగా వారికి ఆలయ అధికారులు, అర్చకులు, పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి పుష్కరిణి, అమృత గుండం లో జల లింగానికి పూజలు నిర్వహి ంచి గర్భాలయంలోని శ్రీ పార్వతీ సమేత సంగమేశ్వర స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం, మహా రుద్రాభిషేకం, మహా మంగళహారతి నిర్వహి ంచారు. అనంతరం వారికి ఆలయ అర్చకులు, అధికారులు, వేద మంత్రోచ్ఛనల మధ్య పూలమాల, శాలువాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. మొగుడంపల్లి జెడ్పీటీసీ సభ్యులు అరుణామోహన్‌రెడ్డి, స్థానిక డిప్యూటీ తహసిల్దార్ రాజిరెడ్డి, ఆర్ఐ రామారావు, నామ రవి కిరణ్ తదితరులు ఉన్నారు.



పలు ఆలయాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-జిన్నారం



మండల కేంద్రమైన జిన్నారం, ఊట్ల గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఏడుపాయల వన దుర్గ భవాని, మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల్లో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని.. దేవతా మూర్తులను సందర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుభిక్షంగా అభివృద్ధి దాయకంగా ఉండాలంటూ ఆయన ఆకాంక్షించారు. కాగా ఆయన్ను స్థానిక ప్రజాప్రతినిధులు, ఉత్సవాల నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, జిన్నారం సర్పంచ్ అంకిరెడ్డి గారి లావణ్య శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ నీలం సంజీవ, ఊట్ల సర్పంచ్ ఆంజనేయులు, వార్డు సభ్యులు, ఎంపీటీసీ కొరువైన లవణ్య నరేష్ తదితరులు పాల్గొన్నారు.



శివపార్వతుల కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని శ్రీ రుక్మిణి పాండురంగ సహిత కోటిలింగ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా ఆదివారం ఆర్యవైశ్య సంఘం వారు నిర్వహించిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే మాణిక్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెజుగం రాజగోపాల్, ప్రధాన కార్యదర్శి నామారవి కిరణ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గుండప్ప, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మెన్ మహంకల్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



నూతన డీఎస్పీకి సన్మానం

నవతెలంగాణ-నారాయణఖేడ్

నూతన డీఎస్పీ వెంకటొరెడ్డిని సీపీఐ(ఎం) ఏరియా కన్వీనర్ చిరంజీవి, సీఐటీయూ, కేవీపీఎస్ ఉపాధ్యక్షులు నర్సింలు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కాన్సిరాం ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు గణపతి, శంకర్, సంజీవ్, రాజకుమార్ పాల్గొన్నారు.

కంప్యూటర్ శిక్షణ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని శ్రామిక్ విజ్ఞాన కేంద్రం జహీరాబాద్ ఆధ్వర్యంలో ఫ్రీ కంప్యూటర్ కోచింగ్ 4వ బ్యాచ్ పూర్తి అయింది. 5వ బ్యాచ్ రేపు (మంగళవారం) సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభమవుతున్నది. అయితే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అయినప్పటికీ 5వ బ్యాచ్‌లో పరిమితంగా ఇంకా కొన్ని సీట్లు ఉన్నందున, ఆసక్తి ఉన్న వాళ్ళు రేపటిలోపు పదోతరగతి మెమో, ఆధార్ కార్డ్ తీసుకుని శ్రామిక్ భవన్‌కు రావాలని నిర్వాహకులు తెలిపారు. మరింత సమాచారం కోసం 8341495657, 9705167263 సంప్రదించాలన్నారు.



విద్యుద్ఘాతంతో ఇల్లు దగ్ధం

నవతెలంగాణ-రాయికోడ్

మండల పరిధిలోని కర్చల్ గ్రామానికి చెందిన ఈడిగి నిర్మలమ్మ ఇల్లు శనివారం అర్ధరాత్రి విద్యుద్ఘాతంతో దగ్ధమైంది. సుమారు రెండు లక్షల రూపాయలు నగదు, రెండు తులాల బంగారం మంటలో దగ్ధమైందని బాధితురాలు వాపోయింది. ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నది.



చింతా ప్రభాకర్ ఆరోగ్యం మెరుగుపడాలని పూజలు

నవతెలంగాణ-సదాశివపేట

రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మెన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్ ఆరోగ్యం మెరుగుపడాలని పార్టీ పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక శ్రీ ఈశ్వర్ మార్కండేయ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం వైస్ చైర్మెన్ చింత గోపాల్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. చింత ప్రభాకర్ ఆరోగ్యం త్వరగా కోలుకుని.. పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షిస్తూ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్నమన్నారు. కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, విద్యాసాగర్ రెడ్డి, ,ఇంద్ర మోహన్ గౌడ్, ఆకుల శివకుమార్, చౌదరి ప్రకాష్, ఇంద్ర మోహన్ గౌడ్, గుండు రవికుమార్, శ్రీనివాస్, శివ, మాజీ కౌన్సిలర్ శ్రీశైలం. సత్యం, మోబిన్, అక్బర్ హుస్సేన్, మనోహర్. రామకృష్ణ పాల్గొన్నారు.



కురుమ సంఘం ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం

నవతెలంగాణ-హత్నూర

సంగారెడ్డి పట్టణంలో ఈనెల 26న దొడ్డి కొమురయ్య కాంస్య విగ్రహ ఆవిష్కరణ, కురుమ సంఘ భవనానికి భూమి పూజ కార్యక్రమం ఉన్నందున.. ఆదివారం మండల పరిధిలోని సిరిపురలో కురుమ సంఘం ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు బురుగడ్డ పుష్ప నగేష్ హాజరై మాట్లాడారు. దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు, కురుమ సంఘ భవనం శంకుస్థాపన కార్యక్రమానికి కురుమ సంఘ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి దాసు గారి కిష్టయ్య, సంగారెడ్డి జిల్లా కురుమ సంఘం యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, జిల్లా గొర్రె కాపుల సహకార సంఘం మాజీ డైరెక్టర్లు భూమయ్య, కృష్ణ, మణయ్య, మల్లేశం, రమేష్, హత్నూర మండల కురుమ సంఘం నాయకులు మల్లేశం, చంద్రయ్య, శ్రీశైలం, నర్సింలు, పాండు, హరిబాబు, మధు, సాయిలు, మహేష్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

- భారీ ఎత్తున యువత ర్యాలీలు
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు
- పలుచోట్ల శివాజీ విగ్రహావిష్కరణలు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శివాజీ అంకితభావం, మచ్చలేని వ్యక్తిత్వం ప్రజలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. దేశాన్ని అనేక మంది రాజులు పరిపాలించినప్పటికీ ఈ లక్షణాలు శివాజీని గొప్ప రాజుగా చేశాయన్నారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గుండప్ప, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ మహంకల్ సుభాష్, నాయకులు అశోక్, ఉపేందర్, రవి, ఉత్సవ కమిటీ సభ్యులు వంశీగొడ్కే, మేఘనాథ్‌రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా జహీరాబాద్ పట్టణంలో భవాని మందిర్ నుండి జాతీయ రహదారి గుండా భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో సామాజిక కార్యకర్త ఢిల్లీ వసంత్, వై నరోత్తం, లతోపాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డీఎస్పీ రఘు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. అనంతరం పట్టణంలో సిద్దేశ్వరాలయం గుడి వద్ద జరిగిన శివ పార్వతి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అక్కడ మందిరంలో ఢిల్లీ వసంత్‌కు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.

జోగిపేట : ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా జోగిపేట పట్టణంలో ఆదివారం నిర్వహించిన ర్యాలీలో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పాల్గొన్నారు. పట్టణంలోని ఫైర్ స్టేషన్ వద్ద నూతనంగా నిర్మించనున్న శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేటి యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ వంటి దేశభక్తి కలిగిన మహనీయుల బాటలో నడవాలన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మఠం బిక్షపతి, మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, మాజీ ఎంపీపీ రామ గౌడ్, మాజీ కౌన్సిలర్ గోపాల్ రావు, లక్ష్మణ్, పట్టణ బీఆర్ఎస్, బీజేపీ అధ్యక్షులు సార శ్రీధర్, సయ్యా సాయి తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం : రామచంద్రపురం డివిజన్ రైల్వే ట్రాక్ వద్ద ఆదివారం స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్, స్థానిక యువత కోరిక మేరకు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటు కొరకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి భూమిపూజ నిర్వహించారు. అనంతరం స్థానిక రామచంద్రపురం బజరంగ్ దళ్ సభ్యులు ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. .వారితో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, టౌన్ ప్రెసిడెంట్ ఆలూరి గోవింద్, ఆదర్శ్ రెడ్డి, పరమేష్, కుమార్ గౌడ్, కారికే సత్యనారాయణ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సదాశివాపేట : శివాజీ 393వ జయంతి వేడుకలను సదాశివపేటలో ఛత్రపతి శివాజీ నిర్మాణ కమిటీ అధ్యక్షులు పిల్లోడి విశ్వనాథం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాషాయ ధ్వజం ఎగరవేసి ఈ వేడుకలను ప్రారంభించారు. పురపాలక సంఘం వైస్ చైర్మన్ చింత గోపాల్, బీజేపీ నాయకులు ఓదెల మాణిక్ రావు, కలపల్లి శివరాజ్ పాటిల్, మాజీ మున్సిపల్ చైర్మన్ మునిపల్లి సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్ పులిమామిడి రాజు, తదితర ప్రాముకులు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. చత్రపతి శివాజీ నిర్మాణ కమిటీ ప్రధాన కార్యదర్శి పవన్ గౌడ్, కమిటీ సభ్యులు రచాన్న స్వామి, మాలి పటేల్ ప్రభు, పండురం గారెడ్డి, ఉల్లిగడ్డ నాగన్న, మహేష్ స్వామి, విశ్వనాథ్, ఆర్య పరమేశ్వర స్వామి, విలాస్ రావు, స్థలదాత ధనరాజ్ సార్, విశాల్, శరత్ గుప్తా, రజనీకాంత్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : శివాజీ జయంతి సందర్భంగా సంగారెడ్డి బైపాస్ హనుమాన్ టెంపుల్ నుంచి యువత భారీ ఎత్తున శోభయాత్ర చేపట్టారు. ఈ ర్యాలీలో డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం పాల్గొని మాట్లాడారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషిచేసిన సామ్రాట్ శివాజీ మహారాజ్ అని కొనియాడారు. యువతకు స్ఫూర్తి ప్రదాత శివాజీ మహారాజ్ అని అన్నారు. సీడీసీ చైర్మెన్ కాసాల బుచ్చి రెడ్డి, వైఎస్ఆర్సిపి గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి, కౌన్సిలర్ విష్ణువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ప్రేమానందం, జైపాల్ నాయక్, పల్పనూరు శేఖర్, పీఎంకె యువసేన సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డు శివాజీ చౌక్ వద్ద ఫోరమ్ ఫోర్ బెటర్ సంగారెడ్డి నాయకులు శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఫోరం అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ.. వివక్ష లేని పాలన కోసం కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. ఫోరమ్ ఉపా అధ్యక్షులు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్, సహా కార్యదర్శి పాండు రంగం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ మహరాజ్ 393వ జయంతి సందర్భంగా ఆదివారం హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక ఐబిలోని శావాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు రాహుల్ మాట్లాడుతూ.. శివాజీ చూపిన మార్గాన్ని ఎంచుకొని నేటి యువత సన్మార్గంలో నడవాలని యువతకు పిలుపునిచ్చారు. సభ్యులు అఖిల్, రాథోడ్, శ్రీధర్, రాహుల్ పాటిల్, కిట్టు, శ్రీకాంత్, పృథ్వి, వినయ్, వివేక్, సాయి, రఘు, భార్గవ్, చెన్న, మని,తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : నేటి తరానికి చత్రపతి శివాజీ ఎంతో ఆదర్శమని.. ఆయన చేసిన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాల్సిన అవసరం ఎంతో ఉందని బీఆర్ఎస్ నాయకులు తుమ్మల రుష్వంత్ రెడ్డి అన్నారు. శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని శివాజీ యువసేన ఆధ్వర్యంలో అమీన్‌పూర్ పెద్ద చెరువు సాయి బాబా గుడి నుండి శివాజీ మహారాజ్ శోభయాత్రను శివాజీ పటంతో ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీలో పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువ నాయకులు తుమ్మల రష్వంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆనాటి గొప్ప నాయకులలో చత్రపతి శివాజీ గొప్ప నాయకులని వారి చరిత్రను చేపట్టిన పోరాటం నేటి తరానికి తెలియజేయవలసిన అవసరం మనం దరిపై ఉందన్నారు. శివాజీ జయంతి సందర్భంగా ఆయనను ఆదర్శంగా తీసుకొని.. నేడు పెద్ద ఎత్తున శోభాయాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. శోభాయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులకు, శివాజీ యువసేన సభ్యులకు రుశ్వంత్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

జిన్నారం : జిన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దమ్మ గూడ చౌరస్తాలో గల శివాజీ విగ్రహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, సర్పంచ్ అంతిరెడ్డిగారి లావణ్య శ్రీనివాస్ రెడ్డిలు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు పరిపాలన దక్షత నేటి తరానికి ఆదర్శమని గుర్తు చేశారు. స్థానిక యువత అంతకుముందు పెద్దమ్మ గూడెం నుంచి జిన్నారం ప్రధాన వీధుల గుండా శివాజీ మహారాజ్ కి జై అంటూ నినాదాలతో దద్దరిల్లిలా భారీ ర్యాలీ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉప సర్పంచ్ సంజీవ, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు శ్రీనివాస్ యాదవ్, మహేష్ యాదవ్, లింగం, ఛత్రపతి యూత్ అధ్యక్షులు సత్యనారాయణ యాదవ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ దుబ్బాక మహేష్ యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కల్హేర్ : కిష్టపూర్ గ్రామంలో నిర్వహించిన శివాజీ జయంతి వేడుకల్లో టీపీసీసీ ఉపాధ్యక్షులు పట్లోళ్ల సంజీవరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డిలు పాల్గొని.. చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి జై భవాని జై శివాజీ అంటూ నినాదాలు చేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత శివాజీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. అనంతరం గ్రామస్తులు వారిని శాలువాలతో సన్మానించారు. మున్సిపాలిటీ కౌన్సిలర్ లు. మండలం నేతలు. నాయకులు, యువజన నేతలుతదితరులు పాల్గొన్నారు.

ఝరాసంగం : మండలంలో కేంద్రంలోని ఎస్బీఐ సిఎస్పి కార్యాలయంలో ఆదివారం ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. జాగృతి కన్వీనర్ తెలుగు పాండు ముదిరాజ్, ప్యాలవ రం డిప్యూటీ సర్పంచ్ మాణిక్యం యాదవ్, దేవరంపల్లి డిప్యూటీ సర్పంచ్ శివశంకర్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు దిగంబర్, మానయ్య మోషన్, దత్తు, పాండు, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

పుల్కల్ : పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని శివంపేట నుండి సారా పల్లి గ్రామం వరకు శివాజీ మహారాజ్ భారీ శోభయాత్ర నిర్వహించారు. అనంతరం చత్రపతి శివాజీ విగ్రహాలకు పూలమాలలు వేశారు. అలాగే పలు గ్రామాల్లో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలు జరిపారు.

నారాయణఖేడ్ : ఖేడ్ మండలంలోని తుర్కపల్లిలో ఆదివారం శివాజీ జయంతి వేడుకలను గ్రామస్తులు, యువకులు ఘనంగా నిర్వహించారు. లక్ష్మీమాత దేవాలయం నుంచి శోభాయాత్ర ప్రారంభించి శివాజీ చౌక్ వరకు ఆటపా టలతో.. యువకులు డ్యాన్సులు చేస్తూ అంగరంగ వైభంగా కొన సాగించారు. ఖేడ్ మండల యువజన కాంగ్రె స్ అధ్యక్షులు శివకుమార్, మాజీ ఎంపీటీసీ దత్త గౌడ్, రఘు నాథ్, అంజాగౌడ్, కృష్ణ నరేష్‌గౌడ్, పండరి, రాజశే ఖర్, నరేష్ గౌడ్, వెంకట్ రెడ్డి ,వెంకన్న సాగర్, దామోదర్, నరసింహరెడ్డి, గ్యానుసాగర్, గోవిందు, తుకారం పాల్గొన్నారు.

మునిపల్లి : ఛత్రపతి శివరాజు జయంతి వేడుకలను మునిపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేళాసంఘం గ్రామ శివారులో గల అతి పెద్ద శివాజీ విగ్రహం వద్ద శివాజీ యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ నాగిశెట్టి,ప్రవీణ్, దుర్గాప్రసాద్, ప్రశాంత్.తదితరులు పాల్గొన్నారు.



కృష్ణాపుర్‌లో శివాజీ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని కృష్ణాపుర్‌లో ఛత్రపతి శివాజీ 393వ జయంతిని పురస్కరించుకొని నూతనంగా ఏర్పాటుచేసిన శివాజీ విగ్రహాన్ని ఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి, బీజేపీ ఖేడ్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి విజయపాల్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ దేశానికి చేసిన సేవలను అమోఘమన్నారు. కుల,మతాలకు అతీతంగా పోరాడిన యోధుడు శివాజీ అని కొనియాడారు. తదనంతరం గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు కలిసి వారిని శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఎంపీపీ గుర్రపు సుశీల, ఆత్మ కమిటీ చైర్మెన్ రాంసింగ్, జడ్పీటీసీ నరసింహారెడ్డి, సర్పంచ్ కిష్టారెడ్డి, కో ఆప్షన్ మెంబర్ అలి, ఎంపీటీసీ అంజయ్య, శివాజీ యూత్ సభ్యులు స్వామి, విఠల్, సతీష్, శేఖర్ రెడ్డి, నాగరాజు, పండరి, రాజు, సందీప్ గౌడ్, రమేష్, బుపతి, దడే సాయులు, బస్వరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



జహీరాబాద్



అమీన్‌పూర్



జోగిపేట



రామచంద్రాపురం



సదాశివపేట



జహీరాబాద్



జిన్నారం



సంగారెడ్డి



సంగారెడ్డి



సంగారెడ్డి



ఝరాసంగం



పుల్కల్



కల్హేర్



మునిపల్లి

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండలానికి చెందిన 13 మంది లబ్దిదారులకు మొత్తం రూ.5 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను చల్లగా చూసే ప్రజా నాయకుడన్నారు. పేద ప్రజల కష్టాలు సీఎం కేసీఆర్‌కు తెలిసినంతగా మరెవ్వరికీ తెలియవని, అందుకే వారి సంక్షేమం కోసమే, ప్రతీ కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. తమ వారి బాగు కోసం ఎంతో కష్టపడి వైద్య ఖర్చులు పెట్టుకున్న వారికి సీఎం కేసీఆర్ రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం చేయడం, ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధతకు గుర్తు అని కొనియాడారు. చెక్కులు అందుకున్న లబ్దిదారులు సీఎం కేసీఆర్‌కు, ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మఠం బిక్షపతి, అందోల్ ఎంపీపీ జోగు బాలయ్య, వైస్ ఎంపీపీ పట్లోళ్ల



మహేశ్వర్ రెడ్డి, జోగిపేట మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రవీణ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామ గౌడ్, సర్పంచులు అనిల్ రెడ్డి, సంగమేష్, నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దామోదర్ రెడ్డి, పద్మనాభరెడ్డి, రాజు పాల్గొన్నారు.

బీరంగూడ శంబులింగేశ్వర ఆలయానికి తరలి వచ్చిన భక్తులు



నవతెలంగాణ-అమీన్‌పూర్

బీరంగూడలోని శ్రీ శ్రీ భ్రమరాంబ సహిత శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడం ఎంతో సంతోషకరమని ఆలయ నిర్వాహకులు, బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు అదెల్లి రవీందర్ అన్నారు. మహాశివరాత్రి పురస్కరించుకొని మూడ్రోజులపాటు శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో స్వామి వారి దర్శనం కలగడం సంతోషకరమన్నారు. మహాశివరాత్రి రెండో రోజు సందర్భంగా కళ్యాణ మహోత్సవంలో పలువురు కుటుంబ సభ్యులు కళ్యాణం లో పాల్గొన్నారు. అనంతరం పెద్ద ఎత్తున భక్తులు కళ్యాణంలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. కళ్యాణం అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్నదాన తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. తదనంతరం పలువురు ముఖ్య నాయకులను ఆదెల్లి రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు, ఆదెల్లి రవీందర్ యువసేన సైన్యం, వివిధ కాలనీ వాసులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

గీతం ప్రాంగణ నియామకాల్లో 87 శాతం మంది ఎంపిక

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఆర్థిక మాంద్యం, కరోనా మహమ్మారిల నేపథ్యంలో కూడా హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన 87 శాతం మంది విద్యార్థులు (2022-23 విద్యా సంవత్సరం) ప్రాంగణ నియామకాల్లో ఎంపికైనట్టు కెరీర్ గైడెన్స్ సెంటర్ (సీజీసీ) డైరెక్టర్ డాక్టర్ వేణుకుమార్ నాతి ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. అమెరికాకు చెందిన బహుళ జాతి సాంకేతిక దిగ్గజ కంపెనీ అమెజాన్ (రెండు వేర్వేరు ఉద్యోగాల కోసం) రూ.17.8 లక్షలు, రూ.14 లక్షల గరిష్ఠ వార్షిక వేతనంతో గీతం ఇంజనీరింగ్ విద్యార్థులను ఎంపిక చేసినట్టు తెలిపారు. ఆ తరువాత సెలిగో ఇండియా రూ.13 లక్షల వార్షిక వేతనం ఆఫర్ చేయగా, తమ పేరు వెల్లడించడానికి అంగీకరించని ఓ బహుళ జాతి కంపెనీ రూ.23 లక్షల అత్యధిక వార్షిక వేతనంతో ఒక గీతం విద్యార్థిని ఎంపిక చేసిందన్నారు. ప్రముఖ బహుళ జాతి కంపెనీలైన వర్ట్యూషా, టీసీఎస్ డిజిటల్, బోష్ (బీజీఎస్ డబ్ల్యు), డెల్ టెక్నాలజీస్, ప్రొడక్ట్, టెక్ సిస్టమ్స్, కిండ్రిల్, వాల్యూమొమెంటం, ఈవై జీడీఎస్, హిటాచీ వంతారా, మ్యూసిగ్మా వంటి పలు సంస్థలు గీతం ఇంజనీరింగ్ విద్యార్థులను తమ అవసరాలకు అనుగుణంగా ఎంపిక చేసినట్టు వివరించారు. గీతం కెరీర్ గైడెన్స్ కేంద్రం ద్వారా చేపట్టిన ఆతిథ్య ఉపన్యాసాలు, నైపుణ్యాభివృద్ధి కార్యశాలలు వంటి పలు యోగ్యతాభివృద్ధి కార్యక్రమాలు ప్రాంగణ నియామకాలలో విద్యార్థులు ఎంపిక కావడానికి ఉపకరించాయన్నారు. ఫలితంగా, విద్యా సంవత్సరం మధ్యలోనే దాదాపు 5.17 లక్షల వార్షిక సగటు వేతనాన్ని గీతం విద్యార్థులు పొందగలిగినట్టు ఆయన తెలియజేశారు.గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య తదితరులు ఎంపికైన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు.

కన్నుల పండుగ్గా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం

నవతెలంగాణ-సదాశివాపేట

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సంగమేశ్వర మందిరంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ్గా జరిగింది. బ్రహ్మశ్రీ మాడుగుల సర్వోత్తమ శర్మ ఆధ్వర్యంలో కౌన్సిలర్ ఆకుల శివకుమార్ మంజుల దంపతులు, బుగ్గారపు శ్రీనివాస్ గుప్తా శ్రీమతి రాజేశ్వరి దంపతులు శివపార్వతుల కళ్యాణం జరిపించారు. అనంతరం భజన భక్త బృందం, పిల్లోడి రాచన్న గురుస్వామి, శివస్వాముల బృందం డప్పు వాయిద్యాలు, భజన కార్యక్రమం ద్వారా శివనామ కీర్తనలతో బాణాసంచా పేల్చుతూ పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాల పల్లకి సేవ కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులందరికీ మారేపల్లి వెంకటేశంగౌడ్ సౌజన్యంతో లడ్డు ప్రసాద వితరణ చేశారు.

ఈ శివరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే జగ్గారెడ్డి పాల్గొన్నారు. శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన నాట్యశిల్ప అకాడమీ భాగ్యరేఖ



ఆధ్వర్యంలో చేపట్టిన కూచిపూడి నృత్యాలు, కార్యక్రమాలను తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధిలో భాగంగా తన వంతుగా కళ్యాణ మండప నిర్మాణం కోసం రూ.50 లక్షలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహ బుక్ స్టాల్ సంగారెడ్డి వారిచే చిన్నారులకు బహుమతులు అందజేశారు. కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్ నాగరాజు గౌడ్, నాగేష్, కంది కృష్ణ, చిరంజీవి, రాఘవేందర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ 3
మెదక్
సోమవారం 20 ఫిబ్రవరి 2023





శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్ : మహారాజ్ ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కమలాపూర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆదివారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆవిష్కరించారు. పేట మండలం పరిధిలోని కొలపల్లి, లక్ష్మాపూర్, బూరుగుపల్లి, ఉత్తులు రామోజీ పల్లి, కమలాపూర్ ఆరేపల్లి పెద్ద శంకరంపేట తో పాటు ఆయా గ్రామాల్లో యువకులు ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మురళి పంతులు, వైస్ ఎంపీపీ రమేష్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కుంట్ల రాములు, ఎంపీటీసీలు వీణ సుభాష్ గౌడ్, స్వప్న రాజేశ్వర్, దత్తు నాయకులు రాములు, రాజు లింగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఏడుపాయల చెక్ డ్యాంలో నీట మునిగి వ్యక్తి మృతి



నవతెలంగాణ-పాపన్నపేట

ఏడుపాయల్లోని చెక్ డ్యాంలో నీట మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది, పాపన్నపేట మండలం శేరి పల్లి చెందిన గుర్కాని రవి (32) వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. జాతర సందర్భంగా ఏడుపాయలకు వచ్చి ఆలయ సమీపంలో ఉన్న చెక్ డ్యామ్‌లో స్నానం చేస్తుండగా సొమ్మసిల్లి పడిపోయాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా అప్పటికే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృత్యుని భార్య వినోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు. మృతునికి భార్యతో పాటు కుమార్తె ఐశ్వర్య ఉన్నారు.

ఏడుపాయల్లో ఘనంగా ఎడ్లబండ్ల శకటోత్సవం



నవతెలంగాణ-పాపన్నపేట

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గాదేవి జాతర ఉత్సవాలు రెండవ రోజైన ఆదివారం శకట బ్రహ్మోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శకట బ్రహ్మోత్సవం ఎడ్ల బండ్ల ఊరేగింపు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. లక్షలాది భక్తులు తిలకించడంతో ఏడుపాయల ప్రాంగణమంతా భక్తజనంతో పోటెత్తారు. ఎడ్ల బండ్ల ఊరేగింపు, శివసత్తులశిగాలు, పోతరాజుల నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఏడుపాయలకు భారీగా తరలివచ్చిన భక్త జనం మంజీరలోని చెక్ డ్యాం, స్నానఘట్టాల వద్ద భక్తులు పుణ్య స్నానాలను చేసి భక్తిశ్రద్ధలతో వన దుర్గాదేవిని దర్శించుకున్నారు. జాతరలో అతి ప్రధానమైన బండ్ల ఊరేగింపు రంగురంగుల చీరలు, వేప కొమ్మలతో అలంకరించిన ఎడ్ల బండ్లు, రంగురంగుల మెరుపు కాగితాలు, దేవతామూర్తుల పటాలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన గుమ్మటాల బండ్ల ఊరేగింపులో లక్షలాది మంది భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దుర్గాదేవి అమ్మవారికి జైజై అంటూ భక్తులు కొండలు దద్దరిల్లేలా నినదించారు. జాతర రెండవ రోజు ఇక్కడ బండ్లు తిరిగే కార్యక్రమం ప్రధాన ఆకర్షణ. బండ్ల ఊరేగింపు ముందు శివసత్తుల పూనకంతో శిగాలుగుతుండగా శకట బ్రహ్మోత్సవం ప్రారంభమైంది. ఆనవాయితీ ప్రకారం మొట్టమొదటిగా పాపన్నపేట సంస్థానాధీశుల తరఫున పాపన్నపేట వారి బండి తిరుగగా, వెనుక వందలాది ఎడ్ల బండ్లు వాటిని అనుసరించాయి. మొదట తిరిగే పాపన్నపేట సంస్థానాధీశుల బండికి చైర్మన్ బాలా గౌడ్, ఈఓ సార శ్రీనివాస్, ఇఫ్కో డైరెక్టర్ ఎం దేవేందర్ రెడ్డి, డీఎస్పీ సైదులు తదితర అధికారులు ఘన స్వాగతం పలికి కొబ్బరికాయలు బండ్లు తిప్పే కార్యక్రమాన్ని ప్రారంభించారు. బండ్ల ముందు బైండ్ల వారి డప్పు మోతలకు అనుగుణంగా యువకులు, జోగిని భక్తులు నాట్యంచేస్తూ సర్వం మరచిన యువత దుర్గా దేవిని స్తుతిస్తూ, చిందులేస్తూ, నాట్యం, డ్యాన్స్ చేస్తున్న దృశ్యాలను లక్షలాది మంది భక్తులు చెట్లు, కొండలు, కోనలు, భవనాలు, వాహనాలు పైకి ఎక్కి తిలకించి పరవశించి పోయారు. భక్తుల రద్దీ ఎక్కువ కావడంతో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. శివసత్తులు బండ్ల ముందు





శిగాలుగుతూ నృత్యాలు చేస్తూ, బోనాలు తీసే మహిళలు అమ్మవారికి వివిధ కళాత్మక కార్యక్రమాలు చేపట్టడం పలువురిని ఆకట్టుకున్నాయి. ఏడుపాయల భక్తులతో గుట్టలన్నీ నిండిపోయాయి. ఎటు చూసినా కిలోమీటర్ల మేర యాత్రికులు కనిపిస్తున్నారు. ఏడుపాయల చుట్టూ రాగాల కొండ, కోనలు, చిట్టడవి, మంజీరా నది పాయలు, మంజీర సెలయేరు వన దుర్గాదేవి అమ్మవారు ఏర్పాటు చేసుకున్న ప్రకృతి రమణీయ దృశ్యాలు భక్తుల మనస్సులను దోచుకున్నాయి. ఆదివారం ఆలయ ప్రాంతమంతా పూర్తి జనారణ్యంగా మారిపోయింది. మిద్దెలు, మేడలు, బంగళాలో ఉండే, పట్టణ, గ్రామీణ ప్రాంతం వాసులకు మోదుగు తంగేడు వెదురు చలవ చాపలు కుటీర సౌధాలుగా మారాయి. ఏ చెట్టు, గుట్ట ఏ వాహనం వంక చూసినా చుట్టూ జన సమూహమే. ఏడుపాయల మహానగరంగా తలపించింది. బండ్ల ఊరేగింపు సమయంలో జాతర ప్రాంగణంలో ఇసుక వేస్తే రాలనంత జనం కిటకిటలాడింది.



వనదుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి



నవతెలంగాణ-పాపన్నపేట

రాష్ట్రంలో అన్ని దేవాలయాలను అభివృద్ధి చేసిన మాదిరిగానే వనదుర్గా మాత ఆలయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా వచ్చి అభివృద్ధి కార్యక్రమాలకు పూనుకుంటారని ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి అన్నారు. ఏడుపాయలకు వచ్చిన ఎమ్మెల్సీకి వేదపండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. వనదుర్గామాతను దర్శించుకుని ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కొంగుబంగారమైన ఏడుపాయల వనదుర్గా మాతను దర్శించుకోవడం మహాభాగ్యంగా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇక్కడికి రావాల్సిన నిధులు కొంచెం ఆలస్యమైనప్పటికీ అన్నీ వస్తాయన్నారు. మంజీరా నది ఏడుపాయలుగా చీలి, గరుడ గంగగా వెలసిన వనదుర్గా మాత ఆశీర్వాదం రాష్ట్ర ప్రజలపైన, ఈప్రాంత ప్రజలందరిపై చల్లని చూపు ఉండాలని, పాడిపంటలు మంచిగా పండాలని రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని మొక్కినట్లు ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి తెలిపారు. ఆలయం ముందున్న మంజీరానది పాయలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శివుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్ బాలాగౌడ్, సార శ్రీనివాస్ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు. ఎమ్మెల్సీ వెంట పాపన్నపేట మండల పార్టీ నాయకులు పి.ప్రశాంత్ రెడ్డి, త్యార్ల రమేష్, తదితరులు ఉన్నారు.

ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేసిన మంత్రి హరీష్



నవతెలంగాణ- చేగుంట

చేగుంట మండలం పులిమామిడి గ్రామంలో ఛత్రపతి జయంతి ఉత్సవాలలో ఆదివారం వైద్య ఆరోగ్య , ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావుతో పాటు మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతోత్సవాల్లో పాల్గొని, ఆయన విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పిటిసి శ్రీనివాస్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్, బి ఆర్ఎస్ జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

ఆర్థిక ఇబ్బందులను తాళలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన పోచారం ప్రాజెక్టు వద్ద ఆదివారం చోటు చేసుకుంది. హవేలి ఘనాపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హవేలీ ఘనపర్ గ్రామానికి చెందిన గోకారం బాలేష్, రాధ దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు సాయిభరత్ గౌడ్ (24) పోచారం ప్రాజెక్టులో పడి మృతి చెందాడు. సాయి భరత్ గౌడ్ చౌట్లపల్లిలో కల్లు దుకాణంలో పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో గత కొన్ని రోజుల నుంచి సాయిభరత్ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. శనివారం సాయంత్రం తమ్ముడు సంతోష్‌కు ఫోన్ చేసి పోచారం ప్రాజెక్టులోకి దూకి ఆత్మహత్య చేసుకుంటున్నానని సమాచారం ఇచ్చాడు. సంతోష్ తన స్నేహితులతో కలిసి అక్కడకు వెళ్ళి చూడగ సాయిభరత్ చెప్పులు, బట్టలు ప్రాజెక్టు వద్ద కనిపించాయి. ఆదివారం పోలీసులకు సమాచారం అందించడంతో ఈతగాళ్ల సాయంతో సాయిభరత్ మృతదేహాన్ని బయటకు తీశారు. సోదరుడు సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హవేలీ ఘనపూర్ ఏఎస్ఐ సమియొద్దీన్ వివరించారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



నవతెలంగాణ- కొల్చారం

ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని పురస్కరించుకోని మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం హిందూ ఏక్తా బైక్‌ర్యాలీ, శోభాయాత్ర విజయవంతంగా కొనసాగింది. పైతర గ్రామంలో బీఆర్ఎస్ యువ నాయకులు రవితేజ రెడ్డి ఆధ్వర్యంలో యువకులు భారీ బైక్‌ర్యాలీ, శోభాయత్ర నిర్వహించారు. ఈ సందర్భగా రవితేజ రెడ్డి మట్లాడుతూ.. ముస్లిం రాజుల పరిపాలనలో హిందువుల పట్ల నిరంకుశంగా మత మార్పిడి కొనసాగుతున్న సందర్భంగా హిందూ సామ్రాజ్య విస్తరణపై ఛత్రపతి శివాజీ చూపిన చొరవతో నేటి దేశం హిందూ దేశంగా కొనసాగుతుందన్నారు. తల్లి జీజీయ బాయి స్ఫూర్తితో హిందువుల ఐక్యత, విస్తరణ కోసం భీకరమైన యుద్ధాలు చేసి ముస్లిం రాజుల నుంచి హిందువులను కాపాడిన ఘనత శివాజీదేనన్నారు.

ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటాం



నవతెలంగాణ-చేగుంట : చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామ శివారులో వర్షాకాలంలో కురిసిన వర్షం తాకిడికి ధ్వంసం ఆయన కల్వర్టు రోడ్డు ఆదివారం ఎంపీపీ మాసుల శ్రీనివాస్, రామాయంపేట సిఐ చంద్రశేఖర్ రెడ్డిలు పరిశీలించారు. వారు మాట్లాడుతూ నీళ్ల ఎక్కువ రావడంతో కయ్యలు కోసి బీటి రోడ్డు సగం వరకు ధ్వంసమైందన్నారు. ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి రోడ్డు పనులు జరిగేలా కృషి చేస్తామన్నారు. ధ్వంసమైన కల్వర్టు వద్ద ప్రమాదాలు జరగకుండా స్టాఫ్ బోర్డులు, భారీ కేడ్లు ఏర్పాటు చేస్తామని సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకరంపేట ఎస్సై సుభాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నిజాంపేట : నిజాంపేటమండల పరిధిలోని కాసింపూర్ గ్రామానికి చెందిన కుంట సత్తవ్వ (80) అనారోగ్యంతో శనివారం మరణించారు. విషయం తెలుసుకున్న కంత రెడ్డి ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం మృతురాలి కుమార్తె యాదమ్మ కు రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కన్న గారి లింగం గౌడ్, మాజీ సర్పంచ్ నారా గౌడ్, నర్సింలు, కనకరాజు, దావీద్, అంజయ్య, మల్లేశం, యాదగిరి పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేటమండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో రాష్ట్ర మంత్రివర్యులు హరీశ్‌రావు కొండపోచమ్మ సాగర్ నీటి పూజకు రావడం సంతోషమేకాని విడిచిన నీళ్ల ఏ చెరువులకు, ఏ పంట పొలాలకు వదులుతారనేది మంత్రిగారికి సమాచారం లేకపోవడం బాధాకరమని మండల బీజేపీ నాయకులు చంద్రశేఖర్ అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండలానికి మంత్రి హరీశ్‌రావు పర్యటన నేపథ్యంలో బీజేపీ మండల నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ నిజాంపేట మండలానికి ఇంతవరకు ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేవని. డబల్ బెడ్ రూమ్‌లు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారుతున్నాయన్నారు. కాని ఇంతవరకు అర్హులకు ఇండ్లను ఇవ్వలేకపోయారని ఆరోపించారు. మండలానికి జూనియర్ కాలేజీ, ప్రభుత్వ కార్యాలయాలకు పక్క భవనాలు లేవన్నారు. మండల అభివృద్ధికై నాయకులు పట్టించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. మండలానికి రానున్న మంత్రి హరీశ్‌రావుకు మండల అభివృద్ధి కొరకై మెమోరాండం అందజేస్తానన్న నేపథ్యంలో పోలీసులు ముందస్తు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వానికి ప్రశ్నించే వారిని అరెస్టులు చేస్తే భయపడేది లేదని మండలాభివృద్ధికి ప్రతిక్షణం బీజేపీ పక్షాన పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ నరేష్ మహంకాళి, ఆకుల రమేష్, చేర్వీరాల చంద్రశేఖర్ రాజిరెడ్డి, లక్ష్మణ్, పోచయ్య రేవుల కుమార్, అశోక్, ధర్మారెడ్డి , శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కొప్పోల్‌లో ఘనంగా బండ్ల ఊరేగింపు

- అంగరంగ వైభవంగా ఉమా సంగమేశ్వరుడు కళ్యాణ మహోత్సవం
- కొప్పోల్ జాతరకు పోటెత్తిన భక్తజనం

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

మహాశివరాత్రి కొప్పోల్ జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన బండ్ల ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆయా గ్రామాల నుంచి వచ్చిన ఎద్దుల బండ్లను వివిధ రకాల చీరలు, రవికలు , మామిడాకులు, వేప తోరణాలతో దేవత మూర్తుల చిత్రపటాలతో అందంగా అలంకరించారు. కొప్పోల్ ఉమా సంగమేశ్వర స్వామి ఆలయం చుట్టూ బండ్ల ఊరేగింపు నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తజనం ఉత్సవాలను తిలకించారు. కొప్పోల్ ఆలయంలో ఉమా సంగమేశ్వరుడి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో నిర్వహించారు. ఉత్సవాలను తిలకించడానికి భక్తజనం పోటెత్తింది. ఆలయ సమీపంలోని కోనేటిలో పవిత్ర స్నానాలు ఆచరించి భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు , అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు. అనంతరావు, ప్రకాష్, కొత్తపేట శంకరయ్య, శంకర్ గౌడ్, అశోక్, రామచందర్, సుభాష్ గౌడ్, దత్తు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పేట ఎస్సై బాలరాజ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



భారత రాజ్యాంగం ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్

అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ
ఎస్ఐ కృష్ణమూర్తి



నవతెలంగాణ-జగదేవపూర్

అంబేద్కర్ ఆలోచన విధానాలు కొనసాగించాలని భారతదేశానికి రాజ్యంగాన్ని అందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని జగదేవపూర్ ఎస్ఐ కృష్ణమూర్తి అన్నారు. జగదేవపూర్ మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో అంబేద్కర్ సంఘము ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న అంబేద్కర్ విగ్రహ విగ్రహ ప్రతిష్టకు ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణమూర్తి మాట్లాడుతూ అన్ని వర్గాలకు సమన్యాయం చేసి చూపిన మహానుభావుడన్నారు. వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి ప్రపంచలో అత్యున్నతమైన గొప్ప రాజ్యాంగాన్ని మన దేశానికి అందించారన్నారు. అంబేద్కర్ అంటే వ్యక్తి కాదు శక్తి అన్నారు. బోధించు, సమీకరించు, పోరాడు అనే మూడు నినాదాలతో ముందుకు సాగిన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మమత ఇంద్రసేనరెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనరెడ్డి, ఆత్మకమిటి చైర్మన్ గుండ రంగారెడ్డి, ఎంపీటీసీ స్రవంతి శివకుమార్, ఉప సర్పంచ్ అణసూర్య, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,మండల కోఆప్షన్ సభ్యులు ఎక్బల్ , ఏఎంసి డైరెక్టర్ యాదగిరి, ఎంపిటిసి ల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్, ఉపసర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు బింగి మల్లేశం, డి డబ్లు జె ఎస్ గజ్వెల్ సోషల్ మీడియా కన్వీనర్ రామస్వామి, ఎంపిటిసి ఫోరమ్ మండల అధ్యక్షుడు కావ్యాదుర్గయ్య, బీఆర్ఎస్ రైతు ప్రధాన కార్యదర్శి లోలాకర్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, నాయకులు గణేష్, కృష్ణమూర్తి, రాజిరెడ్డి, బంగారు రెడ్డి, తిరుపతి రెడ్డి, సుధాకర్, నరేష్, ప్రశాంత్, రవి, భాస్కర్, సురేష్, మల్లేష్, బాలచంద్రం , ప్రవీణ్, చిన్న, చింటూ, బాబు,వార్డ్ సభ్యులు, వివిధ యువజన సంఘము నాయకులు, వివిధ కులాల పెద్దలు, అంబెద్కర్ సంఘము నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వర ఆలయంలో అగ్ని ప్రతిష్ఠ



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో గల ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఉదయం ప్రాతఃకాల పూజ, అభిషేకం, స్థాపిత దేత పూజ, అగ్నిప్రతిష్ఠ, మూలమంత్ర హవనం, ప్రదోషకాల పూజ, నందివాహన సేవ, హారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలను ఆలయ పురోహితులు వెంకట నరసింహశర్మచే నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్ మాట్లాడుతూ సోమవారం ప్రాత:కాలపూజ, అభిషేకం, స్థాపిత దేవతాపూజ, హవనం, నందివాహన సేవ, ఉదయం 11.30 గంటలకు శ్రీ ఉమామహేశ్వరస్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు. ఈ కల్యాణ మహోత్సవానికి గ్రామ ప్రజలు, భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని తరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ బల్లి శ్రీనివాస్ గుప్తా, ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, నాయకులు,సేవాదళ్ సభ్యులు, తదితరులున్నారు.

ముగిసిన స్వయంభూ శంభు లింగేశ్వర జాతర



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో గత మూడు రోజులుగా మహాశివరాత్రి ఉత్సవాలను స్వయంభూ శంభులింగేశ్వర ఆలయ కమిటీ నిర్వహించింది. చివరి రోజు అయిన ఆదివారం ఎడ్ల బండ్లు జానపద కళాజాత కార్యక్రమాలను నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో కళాకారులు దరువు అంజన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

వాలీబాల్ కోర్ట్‌లో ఫ్లడ్ లైట్ల ఏర్పాటు



నవతెలంగాణ-మర్కుక్

మహాశివరాత్రి పర్వదిన సంధ్బంగా మర్కుక్ వాలీబాల్ క్రీడాకారుల సౌకర్యార్థం గ్రామ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ తన స్వంత ఖర్చులతో వాలీబాల్ గ్రౌండ్ చూట్టూ రూ. 6వేలతో ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేశారు. శనివారం క్రీడాకారులు శివరాత్రి సందర్భంగా రాత్రి వాల్ బాల్ ఆటలను ఆడుతూ సర్పంచ్ భాస్కర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మాట్లాడుతూ యువతకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, క్రీడాకారులను ప్రోత్సాహించటం జరుగుతుందన్నారు.

మిగిలిన పనులు పూర్తి చేస్తాం

మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



నవతెలంగాణ-పాపన్నపేట

మెదక్ నియోజక వర్గంలో మిగిలిపోయిన పనులను మైనంపల్లి స్వచ్ఛంద సంస్థ ద్వారా పూర్తి చేస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పేర్కొన్నారు. మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజైన ఆదివారం ఏడుపాయల వనదుర్గామాతను మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ చైర్మన్ ఎస్.బాలాగౌడ్, ఈఓ సారా సారా శ్రీనివాస్‌లు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మైనంపల్లి హన్మంతరావు విలేకరులతో మాట్లాడుతూ తాను మెదక్ శాసన సభ్యులు కాక ముందే ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టానన్నారు. మా అబ్బాయి మైనంపల్లి రోహిత్ మెడిసిన్ పూర్తి చేసుకున్నాడని, 1997 సం.లో ప్రారంభించిన మైనంపల్లి సోషల్ సర్వీస్ ద్వారా మా అబ్బాయి రోహిత్ 3 నెలల్లో పూర్తిగా మెదక్ నియోజకవర్గములో తిరిగి గతంలో ఉన్న సంబంధాలతో ముందుకెళ్తాడని వెల్లడించారు. మెదక్ నియోజకవర్గంలోని బాలికలకు, బాలురకు ప్రత్యేక స్కూళ్లను తయారు చేసి అభివృద్ధి చేస్తామన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పూర్తి చేయని పనులు కూడా పూర్తి చేసి అభివృద్ధి చేస్తామని మైనంపల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనంపల్లి రోహిత్, పార్శినర్సింలుగుప్తా, త్యార్ల రమేష్ గుప్తా, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మల్లంపేట సర్పంచ్ బాపురెడ్డి,ఆర్.బాలకిష్ట రెడ్డి,ఆలయ ధర్మకర్తలు యాదా గౌడ్, బాగారెడ్డి, ఉప్పరి వెంకటేశం, మనోహర్, మండల పరిధిలోని నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

నేడు వైసీపీటీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం



నవతెలంగాణ-నర్సాపూర్ : నర్సాపూర్‌లో ఈ నెల 20వ తేదిన వైయస్సార్ తెలంగాణ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు నర్సాపూర్ నియోజకవర్గ వైయస్సార్ తెలంగాణ పార్టీ ఇన్చార్జ్ గౌరీ గారి ఆగమయ్య తెలిపారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని వైయస్ఆర్‌టీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 20న నర్సాపూర్‌లోని క్లాసిక్ గార్డెన్ లో వైయస్సార్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర నాయకులు ఏపూరి సోమన్న, గట్టు రామచంద్రరావు, పిట్ట రాంరెడ్డి, కవిత తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని 200 మంది వైయస్సార్ తెలంగాణ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొననున్నారన్నారు. ఈ సమావేశం నర్సాపూర్‌లోని క్లాసిక్ గార్డెన్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి తెలంగాణ పార్టీ కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.



అంధత్వ నిర్మూలనకే కంటి వెలుగు



నవతెలంగాణ-రాయపోల్ : రాష్ట్ర ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా లక్ష్యంగా చేసుకుని సీఎం కేసీఆర్, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావులు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి అన్నారు. మండలంలోని సయ్యద్ నగర్ గ్రామంలో రెండో విడత పల్లె వెలుగు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మెరుగైన కంటి చూపు ఉండాలనే ఉద్దేశంతో ఉచితంగా గ్రామాలలో శిబిరాలు నిర్వహించి కంటి వెలుగు కార్యక్రమంలో కళ్లద్దాలు మందులు అందించడం జరుగుతుందన్నారు. సమస్య ఎక్కువ ఉన్నవారిని జిల్లా ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మున్నయ్య, ఇన్చార్జి సర్పంచ్ మౌలాన, ఉప సర్పంచ్ బాబు, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఆత్మకమిటి డైరెక్టర్ జగపతి రెడ్డి, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

55 కిలోల బియ్యంతో శివాజీ చిత్రం ఆవిష్కరణ



నవ తెలంగాణ-గజ్వేల్ : శివాజీ జయంతిని పురస్కరించుకుని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు 55 కిలోల బియ్యాన్ని ఉపయోగించి శివాజీ ప్రతిరూపాన్ని అత్యద్భుతంగా చిత్రించి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ పేరు చెప్పగానే ప్రతి హిందువు రక్తం ఉరకలేస్తుందన్నారు. వీరుడు శూరుడు హిందువుల పాలిట దేవుడు చిత్రపతి శివాజీ అన్నారు. మొఘల్ రాజుల ఆకృత్యాల నుండి భారతీయులను కాపాడిన మహానీయుడు శివాజీ అన్నారు.

ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

- జగదేవపూర్‌లో ఎంపీ ప్రభాకర్ రెడ్డి
- చిన్నకోడూర్‌లో జెడ్పీ చైర్‌పర్సన్ రోజా శర్మ
- మిర్‌దొడ్డిలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు





నవతెలంగాణ-జగదేవపూర్

చత్రపతి శివాజీ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఆదివారం శివాజీ విగ్రహాన్ని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. విగ్రహాన్ని ములుగు డివిజన్ ఆత్మకమిటి చైర్మన్ గుండ రంగారెడ్డి సొంత ఖర్చులతో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ శివాజీ యూత్ సభ్యులను అభినందించారు. శివాజీని ఆదర్శంగా తీసుకోని, జీవితంలో విలువలు పెంపొందించుకోవాలని తెలిపారు. యువకులు సన్మార్గంలో నడవాలని తెలిపారు. రాష్ట్రం కులమతాలకతీతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. విగ్రహ దాతలు రంగారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, సర్పంచ్ లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిపి బాలేశం గౌడ్, ములుగు ఏఎంసి ఛైర్మెన్ అంజిరెడ్డి, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్, ములుగు పిఏసీఎస్ ఛైర్మన్ అంజిరెడ్డి, గజ్వెల్ ఏఎంసి ఛైర్మెన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి డైరెక్టర్ యాదగిరి, సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు నరేష్, ఎంపీటీసీ కవిత శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కొండపోచమ్మ డైరెక్టర్ కనకయ్య, సర్పంచ్‌లు చంద్రశేఖర్, రైతు సంఘము ప్రధాన కార్యదర్శి లోలాకర్ రెడ్డి, ఉపసర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు మల్లేశం, వార్డ్ సభ్యులు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నాగరాజు, ముదిరాజ్ సంఘము అధ్యక్షుడు రాజు,శివాజీ యూత్ సభ్యులు, గ్రామ యువకులు గ్రామస్తులు ఆర్యవైశ్య సంఘము నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చిన్నకోదూరు : పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం, లౌకికవాదమే శివాజీ రాజే భోంస్లే ను భారతదేశ రాజులలో అగ్రగణ్యుడిగా చేశాయని సిద్దిపేట జిల్లా జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ చిన్నకోడూరు ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మెట్టుబండల చౌరస్తా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మెట్టుబండల చౌరస్తా నుంచి రంగదాంపల్లి చౌరస్తా వరకు మోటార్ సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ పరిపాలన, వ్యక్తిత్వం ఆదర్శనీయమన్నారు. పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం, లౌకికవాదమే శివాజీని భారతదేశ రాజులలో అగ్రగణ్యుడిగా చేశాయని తెలిపారు. శివాజీ మంత్రి వర్గంలో అన్నీ మతాలవారికి ప్రాతినిధ్యం కల్పించేవారని, శివాజీ పాలనే ఆదర్శంగా తీసుకుని నేడు తెలంగాణ సీఎం పాలిస్తున్నట్లు తెలిపారు. సీఎం కేసిఆర్, మంత్రి హరీశ్ రావుల నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ వనితరవీందర్‌రెడ్డి, ఎంపిపి ఉపాధ్యక్షుడు పాపయ్య రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు మేడికాయల వెంకటేశం, పిఏసిఎస్ చైర్మన్లు కనకరాజు, సదానందం, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కాముని ఉమేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ కుంటయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి : హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన మహనీయుడు చత్రపతి శివాజీ అని ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. దేశరక్షతోపాటు హిందూ ధర్మ పరిరక్షణలో యువత భాగస్వాములు కావాలని సూచించారు. మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే రఘునందన్ రావు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. గ్రామంలో చత్రపతి శివాజీ సేన ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. దేశ పౌరుషత్వాన్ని చూపిన ధీరుడు చత్రపతి శివాజీ అని కొనియాడారు. శివాజీ అడుగుజాడల్లో నేటి యువత నడుచుకోవాలని సూచించారు. స్త్రీల పట్ల గౌరవాన్ని చూపించడంతో పాటు దేశ భద్రతలో యువత భాగస్వాములు కావాలన్నారు. అనంతరం గ్రామంలోని శివాజీ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ సేన అధ్యక్షుడు రవి, ఉపాధ్యక్షుడు వెంకట్, సర్పంచ్ పుష్ప బాగులు, ఎంపీటీసీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఉప్పలయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి : మండలంలోని ఆరే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని ప్రధాన రోడ్లపై ఆరే సంక్షేమ సంఘం సభ్యులు శివాజి జయంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని శివాజీ విగ్రహనికి ఎంపీపీ నిర్మల, సర్పంచ్ ద్యావనపల్లి మంజుల, ఎంపీటీసీ గుభిరే శారధ, ఆరే సంక్షేమ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆరే సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ,-గజ్వేల్: గజ్వేల్ పట్టణంలో ఆదివారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. రాజకీయ పార్టీలకతీతంగా యువత ముందుకు కదిలి చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. యూత్ నాయకులు దేశ బోయిన నర్సింలు, బాల్ కుమార్, గుంటుక శ్రీనివాస్, రమణ గుప్తా, కిషోర్‌తో పాటు పలువురు యువకులు జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పొన్నాల కుమార్, మైసరాములు, చిప్పల యాదగిరి, నిరుడు స్వామి, తుమ్మ శ్రీనివాస్, స్వామి, ఎల్లయ్య యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నవతరానికి స్ఫూర్తి శివాజీ

ధైర్యానికి, దేశభక్తికి, నవ తరానికి స్ఫూర్తి చత్రపతి శివాజీ అని మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఆదివారం గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకతీతంగా యావత్ దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడు ఛత్రపతి శివాజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌లో ఉన్న చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్ : మండల కేంద్రమైన మర్కుక్‌లో చత్రపతి శివాజీ జయంతిని ఆదివారం శివాజీ యూత్ అధ్యక్షులు బబ్బూరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొర్సు శ్రీనివాస్ రెడ్డి, కె.సాయిరెడ్డి, టి రమేష్ గుప్తా, అచ్చంగారి ఎగొండ, పాపోల్ల బాల్ రాజు, ప్రవీణ్, లింగ సత్యనారాయణ, పుట్ట అంజనేయులు, కానమైన ఎంగోండ, కె.నవీన్ తదితరులున్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట : హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని గౌరవెల్లి గ్రామంలో గౌరవెల్లి హిందూవాహిని ఆధ్వర్యంలో ఆదివారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజక వర్గ నాయకులు చాడ శ్రీనివాస్ రెడ్డి హాజరు కాగా, జిల్లా, మండల నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు : హిందూ యువజన సంఘాల ఆధ్వర్యంలో శివాజీ జయంతి సందర్భంగా ఆదివారం నంగునూరు మండల కేంద్రంలో అయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామ వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. శివాజీ, హిందు సంఘాల కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్ : చత్రపతి శివాజీ మహారాజు జయంతిని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో హిందూ వాహిని ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. శివాజీ చౌరస్తా నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా మీదుగా పట్టణంలోని ప్రధాన వీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా పులిమామిడి కిస్టాపూర్ తాజా మాజీ సర్పంచ్ నాయిని రాజగోపాల్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందువాహిని, భజరంగ్ యువజన సంఘాల యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక : చత్రపతి శివాజీ జయంతి వేడుకలు కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో బైక్ ర్యాలీలు జరిగాయి. మండలంలోని అంకిరెడ్డిపల్లి లో జరిగిన కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, ఎంపీపీ సుగుణ, టిఆర్ఎస్ అధ్యక్షుడు నూనె కుమార్ పాల్గొన్నారు. అలాగే కొండపాక, బందారం, వెలికట్ట, దుద్దెడ, కుకునూరు పల్లి, మంగోల్ తదితర గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆరె కులస్తులు, భజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలతో పాటు పిఏసిఎస్ డైరెక్టర్ సురేందర్ రావు, ఎంపీటీసీ సభ్యులు బాలాజీ, మంగోల్ సర్పంచ్ కిరణ్, విహెచ్‌పి నాయకులు రాజు, మంచాల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు

నవతెలంగాణ-సిద్దిపేట : చత్రపతి శివాజీ మహారాజ్ ఎప్పటికీ ఆదర్శప్రాయులని జాతీయ సాహిత్య పరిషత్ కవులు అన్నారు. శివాజీ జయంతి సందర్భంగా సిద్దిపేటలో విగ్రహానికి పూలమాలవేసి మాట్లాడారు. ఏలాంటి వారసత్వం లేకున్నా స్వశక్తితో సామ్రాజ్యాన్ని స్థాపించిన శివాజీ చరిత్ర ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు ఎన్నవెల్లి రాజమౌళి, ఉండ్రాళ్ళ రాజేశం, కోణం పర్శరాములు, బస్వ రాజ్ కుమార్‌లు పాల్గొన్నారు.

భారీ బైక్ ర్యాలీ

చత్రపతి శివాజీ మహరాజ్ జయంతి సందర్భంగా 3 వేల మంది తో రంగదాంపల్లి హనుమాన్ దేవాలయం నుంచి పుర వీధుల గుండా భారీ బైక్ ర్యాలిని బీఆర్ఎస్ పార్టీ యువజన, విద్యార్థి విభాగం, హిందూ ధర్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. పెద్ద ఎత్తున యువకులు హాజరై, నినాదాలు చేశారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో..

చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ర్యాలీ సందర్భంగా అన్నపూర్ణేశ్వరి దేవాలయం చౌరస్తా వద్ద , లాల్ కమాన్ వద్ద 2000 వాటర్ బాటిల్లు, 5000 వాటర్ ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేయడం జరిగిందని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి తెలిపారు. జిల్లా జాయింట్ సెక్రెటరీ తడ్కమడ్ల శంకరయ్య, వాసవి క్లబ్ ప్రెసిడెంట్స్ చింత రాజేంద్రప్రసాద్, అరవపల్లి హరికిరణ, కార్యదర్శి చకిలం రవి, క్యాషియర్ బురుగు వేణు, పిఆర్ఓ అయిత శంకర్ , గ్రీటింగ్ చైర్మన్ మర్యాల వీరేశం, అల్లాడి వెంకటేశం , ఉప్పల భూపతి, శశాంక్, మాంకాళ సంతోష్, కొర్తివాడ లక్ష్మణ్ , చీకోటి దత్తు , కాస్నగొట్టు నాగరాజు , రావులపల్లి శ్రీనివాస్, చింత సతీష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక రూరల్ : కోట్లాది భారతీయులకు ఛత్రపతికి శివాజీ జీవితం ఆదర్శమని దుబ్బాక జడ్పీటీసీ కడతల రవీందర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఆదివారం చత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొని శివాజీకి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ జీవితం అందరికి ఆదర్శప్రాయమని కొనియాడారు. యుక్త వయసులోనే పోరాట ప్రతిభతో హిందూధర్మనిక్ వన్నెతెచ్చిన మహానియుడని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ యువత కరుణాకర్ , విజయ్,రాకేష్, నరేష్, కుమార్, తదితరులు ఉన్నారు

పెద్దగుండవెల్లిలో..

మండలంలోని బజరంగ్‌దళ్ పెద్దగుండవెల్లి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం గాంధీ చౌక్ వద్ద ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కార్యక్రమ ప్రచార కార్యదర్శి తోడుపునూరి రాము మాట్లాడుతూ చత్రపతి శివాజీ భారతదేశంలో పుట్టకపోయి ఉంటే హిందూ ధర్మం ఇప్పటికీ కనుమరుగైపోయేదన్నారు. వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి వ్యయం చేయక ప్రజల సంక్షేమం కోసమే పాటు పడ్డారన్నారు. నిస్వార్థంగా ప్రజలకు సేవచేయడం, తాను చేస్తున్న పనిపట్ల అంకితభావం, మచ్చలేని వ్యక్తిత్వం ఆయన అనుచరులకు, ప్రజలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్,రాజు,రాకేష్ బిట్ల సురేష్, మహేష్, చందు, నర్రరంజిత్, నిమ్మ సంజీవరెడ్డి పవన్, నరేష్, అజయ్,బాయికాడి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట : ప్రపంచ వ్యాప్తంగా తన గొప్ప తనాన్ని చాటిచెప్పిన యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని సర్పంచ్ కుంభం శారదా రఘోత్తమ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలం లోని బండారు పల్లి గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనం తరం వారు మాట్లాడుతూ తన చరిత్రను, గొప్ప తనాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన యోధుడు అన్నారు. ఈ కార్యక్రమంలో కోల వెంకట్ స్వామి, కోల శ్రీనివాస్ గౌడ్, కోలా శ్రీకాంత్ గౌడ్, ముత్యాల పరమేశ్వర్, బొడుగం పరమేశ్వర్ రెడ్డి, లక్ష్యం యూత్ కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు శివాజీ యాత్ర ర్యాలీ నిర్వహించారు.


















పాండురంగ ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి

నవతెలంగాణ-మర్కుక్



మర్కుక్ మండలంలోని శ్రీ పాండురంగ ఆశ్రమంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి , రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, బీరెల్లి కమలాకర్ రావుతో కలసి పిఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి ,పిఆర్టీయూ రాష్ట్ర నాయకత్వ బృందానికి ఆశీస్సులు అందజేశారు. పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి ఈ నెల 23న నామినేషన్ వేస్తున్న సందర్భంగా చారిత్రక నేపథ్యం కలిగిన పాండురంగ ఆశ్రమంలో పూజలు చేశారు. సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆదరాసుపల్లి శశిధర్ శర్మ, ప్రధాన కార్యదర్శి పంతం వెంకటరాజం, సరూర్ నగర్ మండల అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజిరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, తిరుపతిరెడ్డి, లక్ష్మీనారాయణ, గజ్వేల్ మండల శాఖ అధ్యక్షుడు ఊడెం వేమారెడ్డి, జగదేవపూర్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిలుకూరి వెంకట్రామిరెడ్డి, కుకునూరి శేఖర్ మర్కుక్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నారెడ్డి రామకృష్ణారెడ్డి, తుమ్మ కుమార్ తదితరులున్నారు.

సెల్ ఫోన్ దొంగతనాలు అరికట్టాలి



సీపీఐ (ఎం) మండల కార్యదర్శి సంధిటి రంగారెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్ : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ పరిధిలో ఆదివారం, బుధవారం రోజులలో జరిగే కూరగా యల సంతలో గత సెల్‌ఫోన్ దొంగతనాలు పెరిగిపోతున్నా యని సీపీఐ (ఎం) మండల కార్యదర్శి సందిటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రజలకు రక్షణ కల్పించి మార్కెట్లలో పోలీస్ గస్తీ నిర్వహించి దొంగతనాలు అరికట్టాలని కోరారు. దొంగలను పట్టుకుని శిక్షించాలని, సెల్‌ఫోన్లను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. మహాశివరాత్రి రోజు ఉదయం సమయంలో సుమారు ఐదారు ఫోన్లో దొంగిలించబడ్డా యన్నారు. సెల్ఫోన్ దొంగలతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారన్నారు. దొంగలను పట్టుకుని, బాధితులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

బైక్ ర్యాలీకి తరలిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-నంగునూరు : సిద్దిపేట జిల్లా కేంద్రంలో మంత్రి హరీశ్ సేన ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టిన బైక్ ర్యాలీలకు నంగునూరు మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ మరింత అభివృద్ధి చెందాలి





నవతెలంగాణ-గజ్వేల్ : గజ్వేల్ మరింత అభివృద్ధి చెందాలని, కావలసిన సహకారాన్ని అందరం ప్రభుత్వానికి అందించాలని ఉమ్మడి మెదక్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మణికొండ లక్ష్మి కాంతారావు అన్నారు. ఆదివారం ఆయన జన్మదిన వేడుక సందర్భంగా సికింద్రాబాద్‌లోని అలాల్‌లోని ఆయన నివాసంలో గజ్వేల్ నియోజకవర్గం చెందిన పలువురు ప్రజాప్రతినిధులు,, బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు ఆయనను కలిసి జన్మదిన వేడుకలు తెలిపారు. కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నుంచి సీఎం కేసీఆర్ శాసనసభ్యులుగా ఉండడం మనం అందరం చేసుకున్న అదృష్టమన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుపోయి ప్రజలకు అందే విధంగా చూడాలన్నారు. ఎఫ్డిసి చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, తెలంగాణ ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్ , కౌన్సిలర్ బొగ్గుల చందు, గజ్వేల్ జెడ్పిటిసి పంగామల్లేశం, గజ్వేల్ బి ఆర్ ఎస్ పార్టీ నేతలు బెండ మధు, నవాజ్ మీరా,, మతిన్, టేకులపల్లి రామ్ రెడ్డి, రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ వసిన్ ఖాన్ తదితరులు కాంతారావుని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పొదుపు చేయటం అలవర్చుకోవాలి

నవతెలంగాణ-నంగునూరు



నెలలో కనీసం ఒక రోజు సంపాదనను పొదుపు చేయటం వలన వృద్ధాప్యంలో ఇతరులపై ఆధారపడ కుండా ఉండగలుగుతామని పురుషుల పొదుపు సమితి అధ్యక్షుడు కదారి తిరుపతి రెడ్డి అన్నారు. ఆదివారం నంగునూరు పురుషుల పొదుపు సంఘం 20వ వార్షిక మహాసభ సమావేశం సంఘం అధ్యక్షుడు రాజపేట గోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఒక క్రమ పద్ధతిలో నియమిత పొదుపు చేసుకునే అవకాశాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. పురుషుల సంఘంలో సభ్యుడిగా నమోదైన వారు సామూహిక బీమా నిధి పథకంలో చేరితే ఎలాంటి మరణం సంభవించినా నామినీకి రూ.25 వేల నగదును సహవికాస సంస్థ ద్వారా అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు ఆరె శ్రీనివాస్ గౌడ్, పాలక వర్గసభ్యులు భీంరెడ్డి లక్ష్మారెడ్డి, రాగుల మల్లేశం, దేవులపల్లి ఐలయ్య, గోనె సత్యనారాయణ, దేవులపల్లి నర్సింగరావు, పులి రవి, పిట్టల కనకయ్య,వల్లపురెడ్డి రాంచంద్రారెడ్డి,అనరాజు నాగరాజు, గణకుడు కోల రాజశేఖర్, సభ్యులు పాల్గొన్నారు.

శివాలయాన్ని దర్శించుకున్న ఎస్ఐ

నవతెలంగాణ-మర్కుక్



మండల కేంద్రమైన మర్కుక్ లోగల శివాలయంలో మర్కుక్ ఎస్ఐ వి.హరిశ్ ఆదివారం దర్శించికుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు, గ్రామ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, సీనియర్ నాయకులు మొర్సు కరుణాకర్ రెడ్డి, నాయకులు ఎస్ఐని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అధ్యాత్మికత వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలన్నారు. అనంతరం మొర్సు కర్ణాకర్ రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్, నాయకులు హన్మంతరెడ్డి, మొర్సు రాం రెడ్డి, ఉర్వీ బాలనర్సయ్య గౌడ్, లక్ష్మారెడ్డి, రాజు, సుధాకర్ రెడ్డి, ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, మల్లేశ్, ఆకుల అనిల్, అంజిరెడ్డి, మొర్సు బాస్కర్ రెడ్డి, శేఖర్ గుప్త, కుమార్ గుప్త, శ్రీకాంత్ గౌడ్, గ్రామస్థులు తదితరులున్నారు.

గంగమ్మకు ఘన స్వాగతం



నవతెలంగాణ-దౌల్తాబాద్

కొండపోచమ్మ రిజర్వాయర్ సాగర్ కాలువ ద్వారా వదిలిన సాగునీరు ఆదివారం మండల పరిధిలోని ఉప్పర్ పల్లి గ్రామచెరువులోకి చేరుకోవడంతో వైస్ ఎంపీపీ అల్లిశేఖర్ రెడ్డి, సర్పంచులు చిత్తారి గౌడు, అల్లిలత మధుసూదన్ రెడ్డిలు సంతోషం వ్యక్తం చేశారు. కాల్వ వద్దకు వెళ్లి పుష్పగుచ్చాలతో నీటికి స్వాగతం పలికారు. ముందస్తుగా నీరు రావడం ద్వారా అన్నదాతలు సాగుచేసిన పంట పొలాలు ఎండిపోవన్నారు. నీటి విడుదలకు కృషి చేసిన సీఎం కేసీఆర్,, మంత్రి హరీశ్‌రావు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి రైతుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవిందా పూర్ సర్పంచ్ మల్లేశం గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పీలో కాదు..ఖేలో ఇండియా కావాలి

యువతకు ఎంపీ,బీజేపీ రాష్ట్రాధ్యక్షుడు బండి సంజయ్ సూచన

నవతెలంగాణ-బెజ్జంకి



క్రీడల కోసం కేంద్ర ప్రభుత్వం రూ.1000 కోట్ల నిధులు కేటాయిస్తుందని ..పీలో ఇండియా కాదు.. ఖేలో ఇండియా కావాలని కరీంనగర్ నియోజకవర్గ ఎంపీ, బీజేపీ రాష్ట్రాధ్యక్షుడు బండి సంజయ్ యువతకు సూచించారు. బెజ్జంకి క్రికెట్ అసోషీయేషన్ అద్వర్యంలో నిర్వహించిన బీపీఎల్ క్రికెట్ టోర్నీ విజేతలకు ట్రోపీలందజేత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ బండి సంజయ్ అదివారం హజరయ్యారు. క్రికెట్ టోర్నీ నిర్వహకులు, బీజేపీ శ్రేణులు బండి సంజయ్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహనికి సర్పంచ్ ద్యావనపల్లి మంజుల, రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ సభ్యుడు ఆనంద్, సెంట్రల్ ఫిల్మ్ బోర్డ్ సభ్యుడు దరువు ఎల్లన్నతో కలిసి ఎంపీ పూలమాలలు వేసి నివాలర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ క్రికెట్ క్రీడతో పాటు వాలీబాల్, ఖోఖో , కబడ్డీ క్రీడలను ప్రోత్సహించాలని భవిష్యత్తులో క్రీడలకు తనవంతుగా పూర్తిగా సహయసహకాలందిస్తానన్నారు. తనకు రూ.5 కోట్ల నిధులు మాత్రమే కేటాయిస్తారని బెజ్జంకి మండలానికి నిధులు కేటాస్తానని తెలిపారు. ఎన్నికలప్పుడే రాజకీయాలని..అనంతరం రాజకీయాలకతీతంగా అభివృద్ధిలో అమరుల త్యాగాలను మరువకుండా భాగాస్వాములవ్వాలని సూచించారు. అనంతరం బీపీఎల్ టోర్నీ ప్రథమ విజేత హుస్నాబాద్,ద్వితీయ చీమలకుంటపల్లి జట్టులకు రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, సర్పంచ్‌తో కలిసి ట్రోపీలు, నగదు పారితోషికం చెక్కులందజేశారు. 39 ఎళ్లుగా దిగ్విజయంగా నిర్వహించిన బీపీఎల్ టోర్నీ నిర్వహకులను అభినందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐ(ఎంఎల్), బీజేపీ నాయకులు తిప్పారపు శ్రీనివాస్, మహేందర్,బామండ్ల రవి, గడ్డం నాగారాజు,అజయ్ వర్మ,మహిపాల్ రెడ్డి,కొలిపాక రాజు, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్టేడియం నిర్మాణానికి ఎంపీ రూ.కోటి కేటాయించాలి

మండలాభివృద్ధికి రాష్ట్ర ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు మండల కేంద్రంలోని స్టేడియం నిర్మాణానికి రూ.కోటి నిధులు కేటాయించి శంకుస్థాపన చేశారని ఎంపీ కోటా నుండి మరో రూ.కోటి నిధులు కేటాయించి సుందరమైన స్టేడియం నిర్మాణానికి కృషి చేయాలని రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్ కోరారు.క్రికెట్ క్రీడతో పాటు ఇతర క్రీడలను ప్రోత్సహించాలని క్రికెట్ టోర్నీ నిర్వహకులను అభినందించారు.

మండలాన్ని తల్లిగూటిలోకి చేర్చాలి

కరీనంగర్ జిల్లాకు తలమానికంగా నాడు బెజ్జంకి మండలం విశిష్టత పొందిందని, నేడు కబంధహస్తాల్లో చిక్కుకుని అగమ్యగోచరపరిస్థితిని ఎదుర్కొంటుదని..యథావిధిగా తల్లిగూటిలోకి కరీనంగర్ జిల్లాలో కలుపాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నిషాని రామచంద్రం ఎంపీ బండి సంజయ్‌కు విజ్ఞప్తి చేశారు.



మండలి డిప్యూటీ చైర్మన్‌ను కలిసిన ముదిరాజ్ ఉద్యోగులు

నవతెలంగాణ-నంగునూరు

ఇటీవల శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నికైన తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్‌ను ముదిరాజ్ మహాసభ ఉద్యోగుల విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు యామ రాజు ముదిరాజ్ ఉద్యోగులతో కలిసి హైదరాబాద్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన్ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆబ్కారీ శాఖ ప్రభుత్వ న్యాయవాది పాండు ముదిరాజ్, రిటైర్డ్ ఐ.టి ఐప్రిన్సిపాల్ బల్ల సత్తయ్య ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లుడు జగన్ ముదిరాజ్,సిద్దిపేట జిల్లా ముదిరాజ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పిట్ల రాజయ్య ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల రాములు ముదిరాజ్‌తో పాటు తదితర ముదిరాజ్ ఉద్యోగులు పాల్గొన్నారు.



గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ అని సేవాలల్ చూపించిన దారిలో నడవాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ మండలంలోని బల్లు నాయక్ తండాలో సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ.. గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్ దేనని అన్నారు. గిరిజనుల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపడుతుందన్నారు. ఎంపీపీ లకావత్ మానస, అక్కన్నపేట ఎంపీపీ లక్ష్మీ బిల్లు నాయక్, సర్పంచ్ రజిత, నాయకులు శివరాజ్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ మహాసభలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 19వ జాతీయ మహాసభలు హైదరాబాద్ నగరంలో ఈనెల 23 నుండి 26వ తేదీలలో జరగనున్నాయని.. వాటిని విజయవంతం చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గవ్వ వంశీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలో జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన పార్టీ 83 సంవత్సరాల తర్వాత జాతీయ మహాసభలను హైదరాబాద్ మహానగరంలో జరుపుకోవడం సంతోషకరమన్నారు. ఈ మహాసభలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కూలంకుశంగా చర్చించి రానున్న రోజుల్లో ప్రజల్లోకి ఏ విధంగా వెళ్లాలి అనే అంశాలపై తీర్మానం చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా ప్రజలతో మమేకమై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ప్రజలతోనే ఉండాలని తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు రాగుల శ్రీనివాస్, హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు పచిమట్ల ప్రకాష్, మునిగంటి శంకరాచారి, చింతకింది తిరుపతి, దుద్దెడ రాజేష్, కొత్తపెల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మైత్రి మైదానంలో మహాజాగరణ

- హాజరైన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎంపీలు కొత్త ప్రభాకర్ రెడ్డి, బి.బి పాటిల్, ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మహాశివరాత్రి పురస్కరించుకొని శనివారం రాత్రి పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహించిన మహా జాగరణ స్వర లింగోద్భవం కార్యక్రమానికి భక్తులు నీరాజనం పట్టారు. సాయంత్రం 6 గంటల నుండి తెల్లవారుజామున 3 గంటల వరకు ఏకధాటిగా సాగిన మహా జాగ రణ కార్యక్రమానికి నియోజకవర్గంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు తరలివచ్చారు. ఓం నమ శివాయ, శంభో శంకర హర హర మహాదేవ అంటూ శివుణ్ణి మన సారా తలుచుకుంటూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. అర్ధరాత్రి 12 గంటలకు నిర్వహించిన లింగోద్భవ కార్యక్రమం ప్రతి ఒక్కరిని భక్తి భావం లో ముంచెత్తింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేయడంతో పాటు, తాగునీరు, పండ్లు అందజేశారు. మైదానం వెలుపల ప్రత్యేక స్క్రీన్లు ఏర్పాటు చేశారు. ఏడు గంటలకు మహాన్యాస రుద్రాభిషేకం, పార్వతీ పరమేశ్వర కళ్యాణం కన్నుల పండుగగా సాగింది.ప్రముఖ వ్యాఖ్యాత సుమా కనకాల తన వ్యాఖ్యానంతో కార్యక్రమానికి కొత్త ఊపును తీసుకొచ్చింది. ప్రముఖ గాయని గాయకులు వందేమాతరం శ్రీనివాస్, సునీత, ఎస్పీ చరణ్, సుమంగళి, ఆషిక, బిత్తిరి సత్తి. గద్దర్ నరసింహ లు అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారు.ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దేవాదాయ రంగానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని తెలిపారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ దేవాలయాన్ని అంతర్జాతీయ స్థాయిలో పుణ్యక్షేత్రం గా తీర్చిదిద్దామని గుర్తు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన మహా జాగరణ కార్యక్రమం అద్భుతంగా నిర్వహించారని అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మహాశివరాత్రి రోజున భక్తులందరికీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం, లింగోద్భవ కార్యక్రమాలను సామూహికంగా చూపించాలన్న సమున్నత లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. అనంతరం భక్తులందరికీ రుద్రాక్ష మాలలను అందజేశారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

యువతరానికి స్ఫూర్తి ప్రదాత ఛత్రపతి శివాజీ మహారాజ్

నవతెలంగాణ-పటాన్‌చెరు

నేటి యువతరానికి స్ఫూర్తి ప్రదాత అయిన చత్రపతి శివాజీ మహారాజ్.. గొప్ప పరిపాలనా దక్షుడని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని పటాన్‌చెరు పట్టణంలోని ప్రయాణ ప్రాంగణం ఎదుట స్వామి వివేకానంద విగ్రహం పక్కన శివాజీ మహారాజ్ విగ్రహా ఏర్పాటు కోసం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చరిత్రలో గొప్ప నాయకులుగా కీర్తించబడ్డ మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. వారి చరిత్రను, చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను నేటి తరానికి తెలియజేయడమే ప్రధాన ఉద్దేశ మన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో శివాజీ విగ్రహాల ఏర్పాటుకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. యువత పెడదారి పట్టకుండా దేశ భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం గోకుల్ నగర్‌లో నిర్వహించిన శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. పట్టణంలోని



పంచముఖి దేవాలయం నుండి చేపట్టిన శివాజీ మహారాజ్ జయంతి వేడుకల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని చైతన్య నగర్ మహాదేవుని ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అమీన్పూర్ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, రాజు పాల్గొన్నారు.



ముగిసిన శివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-కొండపాక

కొండపాక రుద్రేశ్వరాలయంలో, మర్పడగా విజయదుర్గ సమేత సంతాన మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఉత్సవాలలో భాగంగా మర్పడగలో నందీశ్వరునికి అనంత ఘటాభిషేకం నిర్వహించారు. క్షేత్ర నిర్వాహకులు హరినాథ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మహా అన్నదానం చేశారు. ఆలయ ఆవరణలో పెద్దపట్నం వేశారు. రాత్రి సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే కొండపాక రుద్రేశ్వర ఆలయంలో సహస్ర ఘటాభిషేకం పూర్ణాహుతి కార్యక్రమాలు జరిగాయి. డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, సర్పంచ్ మాధురి, ట్రస్టు ప్రతినిధులు వెంకటరమణ శర్మ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు.

నేటి యువత రేపటి రాజకీయ భావి భారత నిర్దేశకులు



నవతెలంగాణ-పటాన్‌చెరు

నేటి యువతే రేపటి రాజకీయ భావిభారత నిర్దేశకులని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. పటాన్‌చెరు మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన వివేకానంద యూత్ సభ్యులు 60 మంది యువకులు ఆదివారం ఎన్ఎంఆర్ యువసేన లో చేరారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మధు మాట్లాడుతూ.. ఎన్ఎంఆర్ యువసేన తరపున చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై ఎన్.ఎం.ఆర్ యువసేనలో చేరారని తెలిపారు. యువత తలుచుకుంటే సమాజంలో ఎటువంటి మార్పునైనా తీసుకురావచ్చన్నారు. నియోజకవర్గంలో యువతకు ఎప్పుడు ఎలాంటి సహాయం కావాలన్నా తాను ముందు ఉంటానన్నారు. గ్రామ గ్రామాన ఇలాంటి ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు చాలామంది ఉన్నారని.. చాలామంది చేరెందుకు ఆసక్తి చూపుతున్నారని వారికి ఎప్పుడు అండగా ఉంటానన్నారు. మన లక్ష్యం మంచితనానికి మారుపేరుగా నిలవాలని ఆయన సూచించారు. పెద్దింటి వీరయ్య, పెద్దింటి అశోక్, పెద్దింటి సూరయ్య, పెద్దంటి యాదయ్య, వంశీ కృష్ణ, లక్ష్మి ప్రసాద్, హరికృష్ణ, వి గణేష్, పి మల్లేష్, మధు, జనార్ధన్, విజయ్, రాము, లక్ష్మణ్, మురళీ, శివరామ్, శివ రాజ్, ప్రశాంత్, మహేష్, సంపత్, వంశీ కృష్ణ, వినయ్, భాస్కర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



వైభవంగా శివపార్వతుల కళ్యాణం

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో ఏకశీల బండపై వెలసిన శివాలయంలో శివపార్వతుల కళ్యాణం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. కాగా ఆలయ ప్రాంగణమంతా శివనామ స్మరణతో మార్మోగింది స్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. అదేవిధంగా ఆలయ అభివృద్ధిలో పాల్గొనడానికి ప్రజలు ముందుకు రావాలని కర్నాల బాలకిషన్ కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. కర్నాల బాలయ్య ఆలయ కమిటీ డైరెక్టర్ కుంచం బాలయ్య కనకవ్వ, పిఎసిఎస్ డైరెక్టర్ ఒగ్గు మురళి, గ్రామ పెద్దలు గరిపల్లి వెంకటేష్, చొప్పదండి శ్రీనివాస్, ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

షర్మిల అరెస్టు దురదృష్టకరం

నవతెలంగాణ-నంగునూర్

వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిలను అరెస్ట్ చేసి డోర్నకల్ తరలించిన పోలీసుల వ్యవహారశైలి దురదృష్టకరమని వైఎస్సార్ టీపీ మండల కన్వీనర్ యం.డి.ఇమ్రాన్ తెలిపారు. శంకర్ నాయక్ అనుచరులను అరెస్ట్ చేయకుండా పార్టీ అధినేత్రిని అరెస్ట్ చేయడం సమంజసం కాదని తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ఉందో లేదో బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా చేపడుతున్న పాదయాత్రకు లభిస్తున్న ఆదరణ చూసి జీర్ణచుకోలేక పోతున్న బీఆర్ఎస్ నాయకులు అవరోధాలు సృష్టించడం, ఫ్లెక్సీలు, కటౌట్లు చించడం, తగలబెట్టడం పిరికిపందా చర్యలకు పాల్పడడం ఎంతవరకు సమంజసం ప్రశ్నించారు. గత ఎన్నికల ముందు బీఆర్ఎస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు. అధికార పార్టీ నియోజకవర్గ నాయకుల గురించి స్థానికులు అందించిన సమాచారం మేరకు ప్రజాలముందు ప్రస్తావిస్తే తట్టుకోలేక.. వారి అవినీతి అక్రమాలు కప్పిపుచ్చుకునేందుకే భౌతిక దాడులు చేసేందుకు పూనుకోవడం సమంజసం కాదని తెలియజేశారు.

బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షరీఫ్ ఉమర్ అన్నారు. ఆదివారం 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల కృషితో గజ్వేల్ ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వం గజ్వేల్ అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు కోట్లాది రూపాయలు నిధులు కేటాయించి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. అంతేకాకుండా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కు అండర్ డ్రైనేజీ కోసం రు. 100 కోట్లతో నిధులు కేటాయించి అండర్ డ్రైనేజీ పనులు పూర్తి చేశారన్నారు. మున్సిపల్ రూరల్ ప్రాంతంలో మరో 48 కోట్లు అవసరం ఉన్నాయని ప్రతిపాదన పంపినట్లు త్వరలోనే మంజూరై పనులు పూర్తవుతాయన్నారు.

ఘనంగా మల్లన్న కల్యాణం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని నర్సన్నపేట, చేబర్తి గ్రామ శివారులో గల మల్లన్న దేవాలయంలో మల్లన్న కల్యాణం అంగరంగ వైభవంగా కనుల పండుగగా ఆదివారం జరిగింది. ఈ కల్యాణ మహోత్సవానికి నర్సన్నపేట సర్పంచ్ కానుగంటి మాధవి రాజిరెడ్డిలు హజరై పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భూకల శ్రీనివాస్ యాదవ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు నర్సింలు, వార్డు సభ్యులు కనకరాజు, గ్రామస్థులు, తదితరులున్నారు

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ- దౌల్తాబాద్

మండల పరిధిలోని ముబారస్‌పూర్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చేగుంట రాజు గౌడ్ కుటుంబాన్ని చిలుక వైకుంఠం, చిలుక గణేష్‌లు పరామర్శించారు. మృతుడి కుటుంబానికి వారు రూ.30 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి నాయకులు కర్ణాకర్ నాగరాజు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రామలింగేశ్వర స్వామి జాతర



నవతెలంగాణ-చిలిపిచేడ్

మండల పరిధిలోని చండూర్ గ్రామంలో రామలింగేశ్వర స్వామి ఆలయంలో మాజీమంత్రి, రాష్ట్ర మహిళా చైర్ పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. బండ్ల ఊరేగింపు, అన్న దానం తదితర కార్యక్రమాలను చేపట్టారు. టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, ఎంసీ విట్టల్, మాణిక్ రెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, లక్ష్మణ్, కిషన్ రెడ్డి ప్రముఖులు పాల్గొన్నారు.

నేటి నుంచి డిగ్రీ 3వ సెమిస్టర్ పరీక్షలు

నవ తెలంగాణ - సిద్దిపేట

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 3వ సెమిస్టర్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమవుతాయని రీజినల్ కోఆర్డినేటర్ భవాని తెలిపారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిచబడనని తెలిపారు.

దుబ్బాక మున్సిపల్‌లో అసమ్మతి సెగలు

- అవిశ్వాసం పెట్టే యోచనలో కౌన్సిలర్లు
- చైర్మన్ పీఠానికి ఆ ఇద్దరు పోటీ



నవతెలంగాణ-దుబ్బాక

కొత్తగా ఏర్పడ్డ దుబ్బాక మున్సిపల్‌లో అసమ్మతి సెగలు మొదలయ్యాయి. గత కొద్ది రోజులుగా పలువురు కౌన్సిలర్ల నోట అసమ్మతి గళం బహిరంగంగానే వినిపిస్తుంది. సిద్దిపేట జిల్లాలో ఇప్పటికే చేర్యాల, గజ్వేల్ మున్సిపాలిటీల్లో అవిశ్వాస సెగలు కొనసాగుతున్న సమయంలో తాజాగా దుబ్బాక మున్సిపాలిటీలో మొదలయ్యాయి. దుబ్బాక మున్సిపల్ పాలకవర్గం ఏర్పడి మూడేళ్లు దాటడంతో చైర్ పర్సన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టే యోచనకు పలువురు కౌన్సిలర్‌లు సిద్ధమయ్యారు. మొత్తం 20 మంది కౌన్సిలర్లకుగాను ఒక్కరు తప్ప మిగతా వారందరూ అధికార పార్టీ కౌన్సిలర్లే. 18వ వార్డ్ నుంచి గెలిచిన గన్నె వనిత భూమిరెడ్డిని మున్సిపల్ చైర్ పర్సన్‌గా దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి నియమించారు. చైర్మన్‌పై మూడేళ్ల వరకు అవిశ్వాసం పెట్టరాదన్న నిబంధనలున్న తరుణంలో ఇంతకాలం అంతర్గతంగా ఉన్న విభేదాలు ఇప్పుడు బహిర్గతమయ్యాయి.

అవిశ్వాసం దిశగా కౌన్సిలర్ల అడుగులు

పాలకవర్గం ఏర్పడిన మూడేళ్లలో తమ తమ వార్డుల్లో జరిగిన అభివృద్ధి పనులు, కేటాయించిన నిధులు, అనుమతుల విషయాల్లో చైర్ పర్సన్‌పై పలువురు కౌన్సిలర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. పలుమార్లు సమస్యలను మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లారు. జిల్లా మంత్రి హరీశ్‌రావు, ఎంపీ ప్రభాకర్ రెడ్డిలు కౌన్సిలర్లకు చైర్ పర్సన్ మధ్య ఉన్న వివాదాన్ని సద్దుమణిగేలా చేశారు.

చైర్మన్ పీఠానికి ఆ ఇద్దరు పోటీ

ఆది నుంచి చైర్ పర్సన్‌ను వ్యతిరేకిస్తున్న ఆ ఇద్దరు కౌన్సిలర్లు చైర్మన్ పీఠం కోసం తీవ్రంగా పోటీపడుతున్నట్లు సమాచారం. కౌన్సిలర్లను తమ వైపు తిప్పుకునేందుకు చక్రం తిప్పుతున్నారు. చైర్మన్ పదవి ఆశించి భంగపడ్డవారు ఈ సారి ఎలాగైనా సరే ఆ పీఠాన్ని దక్కించుకోవాలని జిల్లా మంత్రి హరీవ్‌రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలను పలుమార్లు కలుస్తున్నట్లు సమాచారం. ఆ ఇద్దరు కౌన్సిలర్లు తమకంటే తమకే చైర్మన్ పీఠం వరిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం





నవతెలంగాణ-రాయపోల్

మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రాయపోల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో దేవాలయాలలో ఏర్పాట్లను పూర్తి చేశారు. ప్రతి సంవత్సరం లాగే నిర్వహించే శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడానికి దేవాలయాలను విద్యుత్ దీపాలతో సుందరంగా వైభవంగా తీర్చిదిద్దారు. మండల కేంద్రంలోని ఉమామహేశ్వరాలయంలో శనివారం సాయంత్రం శివపార్వతుల కల్యాయాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రామారం గ్రామంలో మహా దేవాలయం శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబు చేశారు. గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న శివరాత్రి ఉత్సవాలు ఆదివారం చివరి రోజున ఉదయం 8: 30 నిమిషాలకు రుద్ర హెూమం, తదుపరి శివ కళ్యాణం, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, ఆశీర్వచనం నిర్వహించారు. అనంతరం శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం వేదపండితులు మంత్రోచ్చారణలతో ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలోని పురవీధులలో రథోత్సవంలో శివపార్వతులను మహిళలు కోలాటాలు, డప్పు చప్పుళ్ళతో, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఊరేగింపు కొనసాగించారు. ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయం వద్ద జాతర జరిగింది. కల్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాలలో రాయపోల్, రామారం, గొల్లపల్లి, ఉదయపూర్ చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో సర్పంచులు మౌనిక రాజిరెడ్డి, వంజరి సరోజన హనుమంతు, జెడ్పీటిసి లింగాయపల్లి యాదగిరి, వైస్ ఎంపీపీ చెరుకు రాజిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి,ఉప సర్పంచ్ సాగర్, నవ తెలంగాణ గజ్వేల్ ఇన్చార్జి నరసింహ రెడ్డి దంపతులు, వేద పండితులు వెంకటేశ్వర శర్మ, మాణిక్య ప్రభు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కేసీఆర్ కప్ క్రీడలు

బహుమతులు పంపిణీ చేసిన ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా గత మూడు రోజులుగా నిర్వహించిన కేసీఆర్ కప్ క్రీడలు శనివారం రాత్రి ముగిసాయి. స్థానిక క్రీడా స్టేడియంలో నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్, ఫుట్బాల్, ఖోఖో, బ్యాడ్మింటల్ పోటీలను గజ్వేల్ నియోజకవర్గం స్థాయిలో నిర్వహించారు. కబడ్డీ బాలికల విభాగంలో ప్రథమ బహుమతి గజ్వేల్, ద్వితీయ స్థానం సిద్దిపేట క్లబ్‌లు గెలుచుకున్నాయి. బాలుర విభాగంలో గజ్వేల్ ప్రథమ స్థానం, రెండవ స్థానంలో మర్కుక్ నిలిచింది. వాలీబాల్ విభాగంలో ప్రథమ బహుమతి గజ్వేల్ వాలీబాల్ అసోసియేషన్‌కు దక్కడంతో పాటు రెండవ బహుమతి గజ్వేల్ మండలం అమ్మది పూర్ వాలీబాల్ టీంకు దక్కింది. ఖోఖో బాలిక విభాగంలో జగదేవపూర్ మండలం తిగుల్ జడ్.పి. హెచ్.ఎస్ పాఠశాలకు, ద్వితీయ బహుమతి ఇదే మండలం చిన్న కృష్ణాపూర్‌కు దక్కింది. బాలుర విభాగంలో గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ సోషల్ వెల్ఫేర్ స్కూల్‌కు, రెండో బహుమతి సెంటిమేరి, తృతీయ బహుమతి మైనార్టీ స్కూల్ కు దక్కింది. బ్యాట్మెంట్ మొదటి బహుమతి మహేష్ రెడ్డి టీంకు దక్కగా రెండవ బహుమతి రాజు గురువు టీంకు దక్కింది. అదేవిధంగా పుట్బాల్‌లో గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఉప్పల మెట్టయ్య, భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, నాయకులు మథిన్, నవాజ్ మీరా, విరాసత్, హైమత్, స్వామి చారి, చిన్ని కృష్ణ, రాజు, రవి, గణేష్‌తో పాటు పీడీ ఇలియాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పిల్లుట్లలో ఘనంగా మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు

- జాతర ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ రెడ్డి
- మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డి
- బండారి సంతోష గంగాధర్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామంలో ఆదివారం శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి ఈ జాతర ఉత్సవాలకు మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు ,హాజరై మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. జాతర ఉత్సవాల్లో భాగంగా పిల్లుట్ల గ్రామానికి చెందిన సేవా రత్న అవార్డు గ్రహీత బండారి సంతోష గంగాధర్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, ఎంపీపీ హరికృష్ణ పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమణ గౌడ్, పిల్లుట్ల గ్రామస్తులు పాల్గొన్నారు.

విజేతగా అక్షర క్రికెట్ అకాడమి



నవతెలంగాణ-సంగారెడ్డి

హైదరాబాద్‌లో నిర్వహించిన ఎస్ఎస్ఎల్ అండర్ 12 క్రికెట్ టోర్నమెంట్‌లో సంగారెడ్డికి చెందిన అక్షర క్రికెట్ అకాడమీ విజేతగా నిలిచింది. ఈ టోర్నీలో మొత్తం ఆరు జట్లు పాల్గొనగా లీగ్ దశలో ఐదు మ్యాచ్‌లకు నాలుగు గెలిచి సెమీస్‌లోకి అడుగుపెట్టారు. సెమీస్‌లో గెలిచి ఫైనల్‌లో హైదరాబాద్‌కు చెందిన కళ్యాన్ క్రికెట్ అకాడమీని ఓడించి అక్షర క్రికెట్ అకాడమీ టోర్నీ విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా సంగారెడ్డిలోని అంబేద్కర్ స్టేడియంలో మనబిన్ ఫౌండేషన్ చైర్మన్ ఎంఎ మోకీమ్ విజేతలకు అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అక్షర క్రికెట్ అకాడమీ కోచ్‌లు సల్మాన్, అమర్, 'క్రికెటర్లు శ్రీవర్షిత్‌గౌడ్, సాయిప్రణీత్‌గౌడ్, సచిన్, ఎత్యాకీ, జయసూర్యప్రకాశ్, అమాన్, కేశవ్, అదిత్య, లిటిల్ చరణ్, రహ్మత్, సాయిచందన్, హర్షవర్ధన్, గగ్నిక్షా జగత్‌వీర్, విరాట్, దుహాన్, చరణ్, సాయిబార్గవ్, దీక్షిత్, భార్గవ్, అద్నాన్, మనోజ్, రేహాన్; పృధ్వీకాంత్, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి జెడ్పీటీసీ ఆర్థిక సాయం



నవతెలంగాణ-నర్సాపూర్

మండల కేంద్రమైన శివంపేట గ్రామానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త నారాయణ రాములు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఆదివారం బాధితుడిని పరామర్శించారు. జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తన వంతు సాయంగా ఐదువేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్, వార్డు సభ్యులు కొండల్, వెంకటేష్, సింహం, తదితరులు ఉన్నారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

నవ తెలంగాణ-సిద్దిపేట



ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా సిద్దిపేట పట్టణ నాగదేవత గుడి వద్ద గల ఛత్రపతి శివాజీ విగ్రహానికి మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు పూలమాల వేసి నివాళులు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, నాయకులు వేలేటి రాధాకృష్ణ శర్మ , ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నీట మునిగి గజఈతగాడు మృతి

నవతెలంగాణ -పాపన్నపేట

మూర్ఛ వ్యాధి రావడంతో నీట మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఏడుపాయల చెక్ డ్యాం వద్ద ఆదివారం చోటు చేసుకుంది. భక్తులు, పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రమైన పాపన్న పేట కు చెందిన గుమ్మడి సాయిలు (30) జాతరలో నీటి ప్రమాదాల నివారణ కోసం ఫిషరీస్ శాఖ అధ్వర్యంలో చేపట్టిన గజఈత కార్మికులను ఏర్పాటు చేయగా, గజఈత కార్మికుడిగా పేరు నమోదు చేసుకొని తెప్ప ద్వారా చెక్ డ్యాం వద్ద విధులు నిర్వర్తిస్తున్న సమయంలో తెప్పపై మూర్ఛ వ్యాధి రావడంతో అకస్మాత్తుగా తెప్పపై నుంచి నీటిలో పడిపోయాడు. వెంటనే అక్కడే ఉన్న మరో కార్మికుడు రక్షించేందుకు ప్రయత్నించగా సాయిలు రక్షించేందుకు వచ్చిన కార్మికుడిని సైతం పట్టు కావడంతో ఇరువురు నీట మునిగారు. ఇది గమనించిన భక్తులు అరుపులు వేయడంతో మరికొందరు గజ ఈతగాళ్ళు నీటిలోకి వెళ్ళి ఇరువురిని కాపాడే ప్రయత్నం చేయగా సాయిలు మృతి చెందాడు. మరో కార్మికుడిని రక్షించి, మృతుడి మృతదేహాన్ని వెలికి తీసి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతుడికి భార్య నాగమణి, కుమారుడు అబ్బిరాజు ఉన్నారు.

జాతరలో ఘనంగా బండ్ల ఊరేగింపు



ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి
మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి,

నవ తెలంగాణ నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలో పెద్ద చింతకుంట గ్రామంలో రెండు రోజు దుర్గామాత జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ జాతర ఉత్సవాలో భాగంగా రెండవ రోజు ఆదివారం ఘనంగా బండ్లను ఊరేగించారు. పోతరాజుల విన్యాసాలు భక్తులను ప్రజలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. దుర్గామాత జాతర ఉత్సవాలకు ఎమ్మెల్యే మదన్ రెడ్డి మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డిలు హాజరై దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్ ఎమ్మెల్యే మదన్ రెడ్డిని మహిళ కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కడారి నాగరాజు, ఎంపీపీ ఉపాధ్యక్షులు నర్సింగరావు, గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దుబ్బ రాజేశ్వర స్వామిని దర్శించుకున్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

దుబ్బ రాజేశ్వర స్వామిని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. ఆదివారం మండలంలోని కాన్గల్ గ్రామ సమీపంలో గల దుబ్బ రాజెశ్వర స్వామి ఆలయానికి వెళ్లి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఆయన వెంట మండల అధ్య క్షుడు అక్కం స్వామి,ఎంపీపీ లత నరేందర్ రెడ్డి, రేపాక తిరుపతి, స్వామి, కొండల్ రెడ్డి, బ్రహ్మానందం రెడ్డి, భూపాల్ రెడ్డి, స్వామి గౌడ్, రమణారెడ్డి, కర్ణాకర్ రెడ్డి, ఎల్లారెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి రూ. 5లక్షల ఎల్ఓసి



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని లింగాపుర్ గ్రామానికి చెందిన మీస గణేష్ వైద్యానికి మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి రూ.5 లక్షల ఎల్ఓసిని గణేష్ కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ లింగాపూర్ గ్రామానికి చెందిన గణేష్ అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్ళడంతో అత్యవసరంగా అతనికి ఆపరేషన్ చేయాలని వైద్యులు చెప్పారు. దీంతో వెంటనే గణేష్ కుటుంబ సభ్యులు తన దృష్టికి తీసుకురావడంతో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి దృష్టికి బాధితుని సమస్యను తీసుకు వెళ్లడంతో అతని ఆపరేషన్ ఖర్చులకు వెంటనే జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఐదు లక్షల ఎల్ఓసిని ఇచ్చినట్లు ఆయన తెలిపారు. రూ. 5 లక్షల ఎల్ఓసిని గణేష్ కుటుంబ సభ్యులకు అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముక్క కనకయ్య, నాయకులు ఐలయ్య,లింగయ్య తదితరులు ఉన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-మిరు దొడ్డి

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బాల నరసింహులు అన్నారు. ఆదివారం మిరుదొడ్డి మండలం లింగుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లింగుపల్లి గ్రామంలో రెండు రోజులపాటు కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన టీఆర్ఎస్ పాదయాత్ర

అధిక సంఖ్యలో పాల్గొన్న కాజీపూర్ గ్రామస్తులు
పాదయాత్రకు సంఘీభావం తెలిపిన దుబ్బాక నియోజకవర్గం టిఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-మిరుదొడ్డి



ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా ప్రారంభమైన పాదయాత్ర నేడు యాదాద్రి జిల్లాలోని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ముగిసింది. సిద్ధిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం ఖాజీపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రధాని కావాలని చేసిన పాదయాత్ర నేడికి ముగిసింది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర అంగరంగ వైభవంగా మూడు రోజులు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క పాదయాత్రకు దుబ్బాక నియోజకవర్గంలోని టిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఖాజీపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు ప్రతి ఒక్కరు పాల్గొన్న ప్రతి ఒక్కరికి పంజాల శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పెరుక మధు, చిరంజీవి ,నాగరాజు, బిక్షపతి, రమేష్, పరశురాములు, సాయి గౌడ్‌తో పాటు కజిపూర్ గ్రామ చెందిన టిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

నవతెలంగాణ మిరుదొడ్డి/ దుబ్బాక రూరల్



ఆగివున్న ద్విచక్ర వాహనాన్ని మరో ద్విచక్ర వాహనం ఢీ కొట్టిన ఘటన సిద్దిపేట జిల్లా అక్బరుపేట్ భూంపల్లి మండల పరిధిలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు, భూంపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోతరెడ్డిపేటకు చెందిన లోకం శ్రీను (50) పని నిమిత్తం భూంపల్లికి ఆదివారం టీఎస్ 36 ఏ 6447 బైక్ పై వచ్చాడు. తిరిగి సాయంత్రం స్వగ్రామానికి వెళు న్న క్రమంలో భూంపల్లి మిని బ్రిడ్జి వద్ద వెనకాల నుంచి వస్తున్న రామాయంపేట్ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన రమేష్ (45) తనబైక్ టీఎస్17 సి 6854 పై సిద్దిపేట నుంచి బస్వాపూర్ వెళ్తుండగా లోకం శ్రీనివాస్ ని తన బైక్‌తో వెనకాల నుంచి ఢీకొట్టాడు. దీంతో ఇరు వాహనదారులకు గాయాలయ్యాయి. 108 కి సమాచారం ఇవ్వడంతో 108సిబ్బంది, భూంపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కార్యక్రమంలో భూంపల్లి పోలీసులు రాజిరెడ్డి ,తదితరులు ఉన్నారు.

అక్రమ అరెస్టులను ఖండిద్దాం



నవ తెలంగాణ- గజ్వేల్

రవీంద్ర భారత్ దగ్గరలో ఉన్న ఏజి భవన్ అంబేద్కర్ రీసెట్ సెంటర్లో సమావేశం ముగించుకుని వస్తున్న తరుణంలో డిబిఎఫ్ నాయకులు శంకర్, మహిళా కార్యదర్శి కల్పనలను పోలీసులు అరెస్టు చేశారని డి బిఎఫ్ నాయకులు ఏ గోండా, వేణు తెలిపారు. ఆదివారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ట్యాంక్ బండ్ అంబేద్కర్ స్టాచ్ దగ్గరికి వెళ్తారని ఉద్దేశంతో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ ,రాష్ట్ర మహిళ కార్యదర్శి కల్పనతో పాటు స్వేచ్ఛ జెఎసి నాయకులను అరెస్ట్ చేయటం దారుణం అన్నారు. స్వేచ్ఛ జెఎసి నాయకులను పోలీసులు చుట్టుముట్టి పోలీసు వ్యాన్లలో వేరే వేరే చోట్లకు తీసుకుపొవడం ప్రజాస్వామ్యవాదుల పట్ల దుర్మర్గంగా ప్రవర్ధించడం దారుణమన్నారు. ప్రజాస్వామ్య వాదులందరు ఎకతాటిపై నిలబడి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సి అవసరం ఉన్నదన్నారు.

21 న జిల్లా అథ్లెటిక్స్ ఎంపికలు

నవతెలంగాణ-సిద్దిపేట

హనుమకొండలో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఈనెల 25,26న జరగనున్న రాష్ట్రస్థాయి యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌కు సిద్దిపేట జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపికలు ఈ నెల 21 న ఉదయం 7 గంటలకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఉంటాయని జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శి కర్రోల్ల వెంకట స్వామి గౌడ్ తెలిపారు. ఈవెంట్స్ 400మీటర్స్ పరుగు అండర్-14,16,18,20 బాల బాలికలకు , పురుషులకు, మహిళలకు వేరు వేరుగా ఉంటాయని తెలిపారు. అండర్ - 18 విభాగంలో పరుగు , జంప్, త్రో అంశాలలో ఎంపికలు ఉంటాయని, ఆసక్తి గలవారు పుట్టిన ధ్రువ పత్రం, ఎస్ ఎస్ సి మెమో తీసుకొని రావాలని, పూర్తి వివరాలకు 9704661898 ,9704061543 సంప్రదించాలని కోరారు.